

## రామనామ స్మరణతో మారు మోగిన భద్రగిరి

-భద్రాద్రికి పోటెత్తిన భక్తజనం
-నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం
-ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించిన దేవస్థాన అధికారులు

2వ పేజీలో...


# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

సోమవారం 27, నవంబర్ 2023 16 పేజీలు


# శైవ క్షేత్రాలకు పోటెత్తిన.. భక్తజనం

వైభవోపేతంగా జ్వాలాతోరణ మహోత్సవం



2 లో..

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం పట్టణంలోని శైవక్షేత్రాలకు శివభక్తులు పోటెత్తారు. ఆ పరమ శివుడికి అత్యంత ప్రీతికరమైన కార్తీక పౌర్ణమి ఆదివారం రావడంతో భక్తులకు శైవక్షేత్రాల వద్ద బారులు తీరారు. భక్తులు ఉదయాన్నే పవిత్ర గౌతమీ నదిలో పుణ్యస్నానం ఆచరించి తడిబట్టలతో శ్రీసీతారామచంద్ర స్వామివారి వారి దేవస్థానం ఉపాలయమైన శివాలయం చుట్టూ ప్రదక్షణ గావించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా సాయంత్రం శివాలయాల్లో కార్తీక దీపాలను వెలిగించారు.

# కొంపముంచిన.. భూ సేకరణ

- నిరుపేదల కడుపులు కొట్టిన సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ భూములు లాక్కున్నారు
- పరిహారం ఎగ్గొట్టారు
- అవార్డు రద్దు దిశగా న్యాయపోరాటం
- హైకోర్టులో నలుగుతున్న వ్యాజ్యాలు

అశ్వారావుపేట-ప్రభాతవార్త
కేసీఆర్ సర్కార్ ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని రూపొందించిన..,సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు చెందిన భూసేకరణ ప్రక్రియ సగటు బడుగుని ఇబ్బంది పెడుతున్నది. ఇరిగేషన్-రెవెన్యూ విభాగాల మధ్యన సమన్వయ లోపంతో ఏర్పడ్డ అస్తవ్యస్త వ్యవస్థ కొందరు నిరుపేద గిరిజన రైతు కుటుంబాల ఉసురు పోసుకుంటుంన్నది. వాళ్ళ అంతంతమాత్రపు జీవితాన్ని సర్వనాశనం

2వ పేజీలో...





2వ పేజీలో...

# ఓడిస్తే.. దళితబంద్

- ఏది కావాలో మీరే నిర్ణయించుకోండి
- పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే లోన్ మంజూరైనా తొలగిస్తాం
- ప్రతి ఒక్కరూ గెలుపే లక్ష్యంగా పనిచేయాల్సిందే..
- స్థానికంగా ఓడిపోయినా రాష్ట్రంలో భారాస ప్రభుత్వమే వస్తుంది
- దళితులందరూ గుర్తుంచుకోండి...సహకరిస్తేనే దళితబందు

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:
భారత రాష్ట్ర సమితి గెలుపు కోసం దళితులందరూ కృషి చేయాలి...పార్టీకి వ్యతిరేకంగా ఎవ్వరూ పనిచేసినా వారికి దళిత బందు రాకుండా చేస్తాం..ఇప్పటికే లీస్టులో వారి పేర్లు వచ్చినా వ్యతిరేకంగా పనిచేసిన వారిని గుర్తించి తొలగించేస్తాం...ఇప్పటికే కొంత మంది పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది వారందరూ ఇప్పటికైనా బీఆర్ఎస్ గెలుపుకోసం పనిచేయాలి. దళిత బందు అనేది మా చేతుల్లో ఉంటుంది. కాదని ఎవరైనా

# అబద్దాల కోరు కేసీఆర్

- తెలంగాణ ఉద్యమంలో సీపీఐ గణనీయ పాత్ర
- మంత్రివర్గంలో తెలంగాణ ద్రోహులు
- బీఆర్ఎస్, బీజేపీ, ఈసీలు ఒక్కటే
- ఉద్యమానికి ఉస్మానియా పట్టుకొమ్మ
- కేసీఆర్ కబడ్దార్...
- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

కొత్తగూడెం, నవంబర్ 26 - ప్రభాతవార్త:
అబద్దాల కోరు కేసీఆర్ అని.. తెలంగాణ ఉద్యమంలో సీపీఐ గణనీయ పాత్ర పోషించిందని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే.నారాయణ అన్నారు. ఆదివారం నాడు కొత్తగూడెం పట్టణంలోని శేషగిరి భవన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ ఖమనమం జిల్లాలో చేసిన ఆమరణ నిరాహార దీక్షకు



2వ పేజీలో...

మద్దతు పలికింది సీపీఐ అని, నాటి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఈ ఉద్యమాన్ని తన భుజస్కందాలపై ఎత్తుకొని కేసీఆర్ దీక్షను విజయవంతం



9వ పేజీలో...

## మహనీయుల త్యాగనిరతిని మనందరం పాటించి ప్రభుత్వ ఉద్యోగులుగా సేవలందించాలి

- జిల్లా కలెక్టర్ ప్రియాంక అల

## పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్



16వ పేజీలో...

# కొంపముంచిన భూసేకరణ

(మొదటి పేజీ తరువాయి..)

చేస్తున్నది. అవార్డు ద్వారా భూసేకరణ పూర్తిచేసి..,ఆయా రైతుల భూహక్కులను రెవెన్యూ రికార్డుల నుంచి తొలగించేశారుగానీ..,ఏళ్ళు గడుస్తున్నా సదరు పేదలకు నేటిదాకా పరిహారం చెల్లించకుండా అటు ఇరిగేషన్ ఇటు రెవెన్యూలు దగాకు పాల్పడటం నిజంగా అనాగరికం. భూములు తీసేసుకుని డబ్బులు చెల్లించకపోవడం ఒక దారుణమైతే..,ఎక్స్ గ్రేషియా చెల్లించిన అనేక రైతుల భూములు తీసుకోకుండా..,లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలను మరోవైపు మళ్ళించి..,అక్రమాలకు పాల్పడ్డట్టు గతంలో ఆరోపణలు పెల్లుబికాయి. ఇది అశ్వారావుపేట మండలంలోని తిరుమలకుంట పరిసరాల్లో జరిగిన, జరుగుతున్న వ్యవహారం. నీటిపారుదల, రెవెన్యూ శాఖల అసమర్థతకు తార్కాణం.

**భూములు లాక్కున్నారు ఎక్స్ గ్రేషియా ఎగ్గొట్టారు :**

ప్రభుత్వం ఎంతో గొప్పగా భావిస్తున్న ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించిన ల్యాండ్ ఏక్విజేషన్ వ్యవహారం మొత్తం అక్రమాలకు ఆలవాలమైంది. ఇందుకు తిరుమలకుంట గిరిజన రైతు తెల్లం. లక్ష్మయ్య ఉదంతం ఓ మచ్చుతునక. సర్వే నెంబర్:512/ఆ/4 లో లక్ష్మయ్య నుంచి 1.10 ఎకరాలను ఈ అవసరాలకోసం సేకరించారు. ఆర్సి నెంబర్:ఎ5/423/2019 తేది: 17.08.2019 అలానే ఆర్సినెంబర్: బి/722/2019 తేది: 09.09.2019 అండర్సెక్షన్ : 11(1) ఆర్ఎఫ్సిటిఎల్ఆర్ఎ-2013 (జిల్లాకలెక్టర్ గెజిట్ నెంబర్: బి3/53/2019 తేది:21.09.2019 ల ద్వారా ఈ సమగ్ర అవార్డు ప్రక్రియని అధికారికంగా పూర్తిచేసిన తరువాతనే లక్ష్మయ్య కి చెందిన 1.10 ఎకరాలను రెవెన్యూ రికార్డులనుంచి తొలగించారు. అంటే అతనికి పరిహారం ఇవ్వాల్సిందే. కానీ అదేమీ లేదు. తనకి అసలు ఒక్క రూపాయి కూడా ఈనాటికీ చెల్లించలేదు. గరిష్ఠంగా ఇతనికి రూ.10లక్షలకు పైగానే రావాలి. ఇదేం అన్యాయమని ఆ పేదరైతు ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్ళినా సమాధానం చెప్పే దిక్కేలేదు. పైగా కనీస మర్యాదకూడా ఇవ్వకుండా పట్టించుకోలేదు. గత్యంతరం లేక డబ్ల్యుపి నెంబర్:12750/2021, మరో డబ్ల్యుపి నెంబర్: 26746/2022 ల ద్వారా గౌరవనీయ తెలంగాణా హైకోర్టుని ఆశ్రయించి, తనకు ఎక్స్ గ్రేషియా ఇప్పించాలని కోరడం జరిగింది. దరిమిలా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎల్ఎ) సీతారామ లిఫ్ట్ఇరిగేషన్ ప్రాజెక్ట్ పాల్వంచ వారు న్యాయస్థానం ముందు తమ వాంగ్మూలం సమర్పించారు. టోకెన్ నెంబర్: 2250453990 ద్వారా 21.03.2022 తేదీన ఈ తిరుమలకుంట గ్రామంలో జరిపిన మొత్తం 11.34 ఎకరాల భూసేకరణకు గాను రూ.95లక్షల 55వేల 420 లను ఒకే బిల్లుగా తయారు చేశామని, ఈ లక్ష్మయ్య డబ్బు కూడా ఇందులోనే ఉన్నదని దర్జాగా న్యాయస్థానానికి విన్నవించారు. డబ్బు చెల్లించకుండా పిటిషనర్ ( తెల్లం.లక్ష్మయ్య) నుంచి సేకరించిన భూమిలో ఇరిగేషన్ కాలువ పనులు మాత్రం చేయమని మరో సన్నాయి నొక్కులు నొక్కారు. సరే..,డబ్బు ఇవ్వకుండా పనులు చేయరు ఒప్పుకుందాం. మరి ఎక్స్ గ్రేషియా చెల్లించకుండా అతనికి చెందిన ఈ 1.10 ఎకరాలను రెవెన్యూ రికార్డులనుంచి ఎందుకు తొలగించారు ? దీనివల్ల అతనికి రైతుబంధు రావట్లేదు. ఆమేరకు నష్టం జరిగిందా లేదా ? పరిహారం చెల్లించేదాకా మరి ఈ రికార్డు హక్కులను పునరుద్ధరిస్తారా ? వీటికి మాత్రం సమాధానం లేదు. ఏడాది క్రితం బాధితుడు జిల్లాకలెక్టర్ని కలిసి తన గోడు చెప్పుకుంటే..,ఎస్డిసిని కలవమని పాల్వంచకు పంపారు. ఇక్కడా సరయిన సమాధానం దొరకలేదు. ఎక్స్ గ్రేషియా చెల్లించే పరిస్థితి ఇప్పటికీ కనిపించడంలేదు. ఇదే గ్రామానికి చెందిన కొర్రాజులు కూడా హైకోర్టులో రిటిపిటిషన్ దాఖలు చేశారు. ఇదీ పెండింగ్లోనే ఉన్నది. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే దీనికోసం కేటాయించిన డబ్బుని మరో అవసరానికి వాడేసుకున్నారని తెలుస్తున్నది. ఒకరకంగా ఇదంతా దివాళాకోర్ వ్యవహారమన్నమాట. ఆసుపాక మొదలుకుని రెడ్డిగూడెం దాకా గరిష్ఠంగా రూ.6కోట్ల పరిహారం పెండింగ్లో ఉన్నట్లు ఇరిగేషన్ వారే శెలవిస్తున్నారు. కానీ వాటి పరిష్కారానికి సర్కార్ ఇప్పటిదాకా ముందుకు రాలేదు. ప్రభుత్వం డబ్బు మంజూరు ఇస్తేనే కదా..,ఇరిగేషన్ వారయినా చెయగలిగేది. వారివ్వరు వీరు మాట్లాడరు. ఆమాటకొస్తే మొన్నామధ్యన ఎస్ఈ లెవెల్ అధికారి ఈ ప్రస్తావన తెచ్చినా ఫలితం శూన్యమని తెలుస్తున్నది. ప్రభుత్వ ్రధినేతలు ఈ పథకాన్ని ప్రతిష్ఠాత్మకంగా చెప్పుకుంటారు. కానీ ఖజానా నిండుకుంటుంది. నిరుపేద నుంచి భూమిని తీసుకుని కూడా న్యాయం చేయరు. నీటిపారుదల శాఖకు ఇక్కడ ఇంకో ప్రమాదం పొంచి ఉన్నది. 2019 లో ఈ అవార్డు ప్రకటించి, రికార్డుల్లోనుంచి భూమిని తొలగించారు. ఇప్పటిదాకా వీరికి డబ్బు చెల్లించలేదు. 2013 జాతీయ భూసేకరణ చట్టం ప్రకారం అవార్డు పూర్తయిన మూడేళ్ళలోపు కనుక పరిహారం చెల్లించకపోతే, ఆ భూసేకరణ ప్రక్రియ చట్టబద్ధంగా రద్దవుతుంది. మరి చూసుకోండి. ఎన్నికలయ్యాక బాధితులు ఆవైపుగా ఆలోచిస్తున్నారు. అప్పుడు మీరే ఇబ్బంది పడతారు. ఒకపక్కన మొన్న యాతాలకుంట పరిసరాల్లో ఇదే విషయమై ఎంఎల్ఎ సండ్ర వెంకటవీరయ్య బాధితులనుంచి నిరసనను ఎదుర్కొన్న విషయం గుర్తుంచుకోవాలి.

# రామనామ స్మరణతో మారు మోగిన భద్రగిరి



భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామ స్మరణతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ పల్లకీలో ఆశీనులను చేసి బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తన్మయత్వంతో పులకరించారు. కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.



**-భద్రాద్రి రాముని కోవెలలో ప్రత్యేకపూజలు చేసిన భక్తజనం**

**-సకల సౌకర్యాలు కల్పించిన దేవస్థానం అధికారులు**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

**-అరటి ఆకులలో అన్నప్రసాదం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు వచ్చిన వేలాది మంది భక్తులకు నిత్యాన్నదాన సత్రంలో దేవస్థాన అధికారులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కాగా ఆదివారం వనకరమిల్లి త్రిమూర్తులు, అర్జున్ల సహకారంతో భక్తులకు ప్లేటలలో కాకుండా అరటి ఆకులలో అన్నప్రసాదాన్ని వడ్డించారు. అరటి ఆకులలో అన్నప్రసాదం వడ్డించడం పట్ల భక్తులు హర్షం వ్యక్తం చేశారు.

# కార్తీక పౌర్ణమి సందర్భంగా శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తజనం

(మొదటి పేజీ తరువాయి..)

భద్రాచలం పట్టణంలోని భద్రగిరి గుట్టపై గల శివాలయం, ఐటిడిఏ రోడ్డులోని ఐటిడిఏ ఆవరణలో ఉన్న శివాలయం, గ్యాస్ కంపెనీ రోడ్డులో ఉన్న శివాలయంలకు భక్తులు పోటెత్తడంతో సందడి వాతావరణం నెలకొంది. అదేవిధంగా శివాలయాల వద్ద సాయంత్రం వేళ జ్వాలతోరణ కార్యక్రమాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. దేవాలయాల అధికారులు, కమిటీ దేవాలయ ప్రాంగణంలో ఎదురెదురుగా రెండు కర్రలను పాతి వాటిపైన అడ్డంగా కట్టి వాటిపై ఎండు గడ్డిని కట్టలను కట్టారు. వాటికి నిప్పంటించారు. శివపార్వతులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో ఆశీనులను చేశారు. భక్తులందరూ ఆ పల్లకీని నాలుగు వైపులా పట్టుకుని మండుతున్న ఆ కర్రల కింద నుండి మూడు సార్లు అటు ఇటు ప్రదక్షణ చేశారు. అనంతరం దేవాలయంలోని శివలింగాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# ఓడిస్తే దళిత 'బంద్'

(మొదటి పేజీ తరువాయి..)

వ్యతిరేకంగా పనిచేసినా పార్టీ ఓటమికోసం ప్రయత్నించినట్లు తెలిస్తే స్థానికంగా ఓడిపోయినా వచ్చేది భారాస ప్రభుత్వమే కాబట్టి దళితబంధు లీస్ట్ ఫైనల్ చేసేది మేమే ఈ విషయాన్ని గుర్తుంచుకోండి..అంటూ ఉమ్మడిజిల్లా దళితులందరికి భారాస నాయకులు హుకుం జారీచేసినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల జరిగిన దళితబంధు లబ్ధిదారులు, దళితబంధుకై దరఖాస్తు చేసుకున్న వారితో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో ఓ వైపు ఓట్లను అభ్యర్థిస్తూనే మరో వైపు దళితబంధు రూపంలో సురకలు సైతం తగిలించినట్లు పలువురు దళితులు బాహాటంగానే మాట్లాడుకుంటున్నారు. దళితబంధు కావాలనుకునే వారు బీఆర్ఎస్ను గెలిపించి తీరాల్సిందేనంటూ లేదంటే ఎప్పటికీ దళితబంధు రాదంటూ సమావేశంలో తేల్చిచెప్పినట్లు పలువురు గుసగుసలాడుకుంటున్నారు. దళితబంధు అనేది పార్టీలతో సంబంధం లేదని అర్హులైన దళితులందరికీ ఈ పథకం వర్తిస్తుందని ఓ వైపు చెబుతూనే ఇప్పుడు ఇలా బెదిరింపులకు పాల్పడటం ఏమిటని ఇతర పార్టీల నాయకులు మాట్లాడుకుంటున్నారు. దళిత బంధు పేరుతో ఓట్లు దండుకునేందుకు చేస్తున్న ప్రయత్నాలు ఫలించవి తమ పార్టీ అధికారంలోకి వచ్చినా దళితబంధును అందరికీ అందజేస్తామని ప్రత్యర్థి పార్టీ నాయకులు చెబుతున్నారని పలువురు దళితులు పేర్కొంటున్నారు. ఏది ఏమైనా ఇప్పటికే పలు కులసంఘాలకు వనభోజనాల రూపంలో రూ.లక్షలు ఇచ్చి ఆ కులాల మధ్యలో చిచ్చు రగల్చడంతో పాటు ఇప్పుడు దళితులను సైతం బ్లాక్మెయిల్ చేస్తుండటంపై గులాబీ పార్టీపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడుతుందని ఆరోపణలు వెల్లివెత్తుతున్నాయి. ఎన్నికల ప్రచారానికి కేవలం రెండు రోజులు మాత్రమే ఉండటం..ఎన్నికలకు నాలుగు రోజులు ఉన్న నేపథ్యంలో ఇంకా ఎటువంటి ప్రయత్నాలు జరగబోతాయోననే విషయాలపై అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇటువంటి ఎత్తుడగల రాజకీయాలను ఈ దఫా ఎన్నికల్లో మాత్రమే కొత్త ఎత్తుగడలను చూస్తున్నామని పట్టణ వాసులు గుసగుసలాడుకుంటున్నారు.

# అబద్దాల కోరు కేసీఆర్...

(మొదటి పేజీ తరువాయి..)

దేశ ఆర్థిక సామాజిక సామాజిక వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తున్న బీజేపీ పార్టీతో బీఆర్ఎస్ అంగకాగడం రాష్ట్ర ప్రజలను ఆలోచింపజేస్తున్న విషయం అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు నాయకులు చేసిన పోరాటాలు గణనీయమైనవని అన్నారు. పోరాటాలతో సాధించిన తెలంగాణ నేడు బీజేపీ నాయకులకు గులాబీ చేస్తుందన్నారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల పరిపాలనలో నిరుద్యోగులను మోసం చేస్తూనే వస్తుందని, ఉద్యోగాలు లేవు నియామక పరీక్షలు వాయిదాలు లీకేజీలు కోర్టు కేసులతో సాగుతూనే వస్తుందని అన్నారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణ నేడు అప్పుల ఊబిలో మునిగిపోయిందని అన్నారు. రైతుబంధు, దళితబంధు, గృహలక్ష్మి, బీసీ బందు లాంటి ప్రభుత్వ స్కీములు, ప్రజలకు అందాలంటే ప్రాతినిధనయం వహించే ప్రజా ప్రతినిధులకు ముడుపులు ముట్టాల్సిందేనన్నారు. నాటి తెలంగాణ ఉద్యమ ద్రోహులైన కొంతమంది నాయకులకు నేడు మంత్రివర్గంలో చోటివ్వడం శోచనీయమని, తెలంగాణ వద్దు అని లోపాయికార ఒప్పందాలు చేసుకున్న ఆ నాయకులు నేటి తెలంగాణ ప్రభుత్వంలో కీలకపాత్ర పోషించడం పట్ల ప్రజలు అసహనంతో ఉన్నారన్నారు. బీఆర్ఎస్ను వదిలి కాంగ్రెస్ చెంత చేరిన నాయకులపై నేడు జరిగే ఐటీ దాడులు జరగడం వెనుక బీఆర్ఎస్ అధినేతదే పాత్ర అని ప్రజలకు తెలుసన్నారు. ఈ నెల 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు బలపర్చిన సీపీఐ అభ్యర్థి సాంబశివరావు కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# ఓం నమశ్శివాయ నామస్మరణతో మారుమోగిన కామేపల్లి దేవాలయం

## దీపాలు వెలిగించిన మహిళా భక్తులు









కామేపల్లి,నవంబర్ 26, (ప్రభాతవార్త):

హార్దిక పౌర్ణమి పర్వదిన సందర్భంగా కామేపల్లి బాల త్రిపుర సుందరి సహిత ఇష్ట కామేశ్వరి స్వామి దేవాలయంలో ఆదివారం జరిగిన సహస్రదీపాలంకరణలో భక్తులు విశేషంగా పాల్గొని దీపాలు వెలిగించారు. ఓం నమశ్శివాయ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అదేవిధంగా రామకృష్ణాపురం లోని సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో సహస్ర దీపాలంకరణలో భక్తులు పోటెత్తారు. అవధూతేంద్ర భక్తమండలి సభ్యులు పాల్గొన్నారు.

# కుర్నపల్లిలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా

### -ప్రజాప్రతినిధి, నాయకుడిదే పై చేయి -అనుమతులు లేని ఫంక్షన్ హాలుకకు మట్టి తరలింపు

### -కుంట భూములను సైతం మింగేస్తూ -లక్షల్లో ప్రభుత్వ ఖజానాకు గండి-పట్టించుకోని అధికారులు





చింతపల్లి ప్రభాతవార్త:

చింతపల్లి మండలం కుర్నపల్లి గ్రామ శివారు కెనాల్ మట్టిని అక్రమంగా ఒక ప్రజా ప్రతినిధి భర్త ఎటువంటి అనుమతులు లేకుండా కుర్మేడు గ్రామంలోని ఒక నూతన ఫంక్షన్ హాల్ నిర్మాణానికి పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నాడు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ కుర్మేడు గ్రామంలోని కుంట భూములను నింపుతూ యాదేచ్ఛగా మట్టితో పుడుస్తున్నారు. వందల ఏండ్ల నుండి చెరువు శిఖం పూరే కుంటగా పిలవబడుతున్న కుంటలను, కట్టలను పుడుస్తూ ఇండ్ల నిర్మాణాలు, ఫంక్షన్ హాల్‌లను నిరిన్నుస్తున్నా వారికి మట్టిని తరలిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను కాపాడి మట్టి మాఫియాను అడ్డుకునేవారే లేరా అని ప్రజలు అధికారులను ప్రశ్నిస్తున్నారు. కురంపల్లి గ్రామంలో రోజు రోజు జోరుగా మట్టి మాఫియాగా రెచ్చిపోతుంది. ఆ గ్రామ శివారులో గల కెనాల్ మట్టి గుట్టలుగా ఉన్నా మట్టి కుప్పలు మాఫియా చేతుల్లో కరిగిపోతున్నాయి. రాత్రి, పగలు మట్టి మాఫియా కొనసాగడంతో గ్రామం నుండి వెళ్లే ప్రధాన రహదారులు పూర్తిగా గుంతల మాయంగా మారుతున్నాయి. ఇక్కడి నుండి తరలించిన మట్టిని కుర్మేడు గ్రామంలోని సర్వే నెంబర్లు 84/85/86 ప్రభుత్వ శిఖం భూమలలోని పూరే కుంటను మింగుతూ అక్రమంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిర్మాణానికి, ఇండ్ల నిర్మాణాలకు తరలిస్తున్నారు. గ్రామంటల పూరె కుంటగా పిలువ బడుతూ వందల ఏండ్ల నుండి నీటిని నిల్వ చేస్తూ పంట పొలాలకు, బోరు బావులకు నీటిని అందిస్తున్న కుంటను కొందరు మట్టి తినే మాఫియా కాసులకు కక్కుర్తి పడి ప్రజల జీవనొపదీని, ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ మట్టితో కుంటలను, చెరువులను సైతం నామరూపాలు లేకుండా మింగేతున్న ప్రభుత్వ అధికారులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం ఏ మాత్రం పట్టించుకోవడంపై ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అదికారులు స్పందించి అక్రమ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి అడ్డుకట్ట వేసి, ప్రభుత్వ భూములు, కుంటలను అక్రమార్కుల చేతిలో పడకుండా కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా జ్వాలా తోరణ ఉత్సవం

మేళ్ళచెరువు నవంబర్ 26 ప్రభాతవార్త

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం కార్తీకమాసోత్సవాల కార్యక్రమాల్లో భాగంగాకార్తీక పూర్ణిమ సందర్భంగా జ్వాలా తోరణఉత్సవం, ఆకాశదీపోత్సవం, దీపారాధనలు,మహా కార్తీకదీపోత్సవం, ప్రదోషకాల పంచామృత అభిషేకములు,బిల్వార్చనలు,గుడిసేవలు,అన్నప్రసాదవితరణ,కార్తీక విశేష అర్చనలుఅత్యంత ఘనంగా జరిగాయి.శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో,దుర్గాదేవి ఆలయంలో,సాయిబాబా ఆలయంలో,సీతారామ ఆలయంలో,అరకల గణపతి ఆలయంలో,సంతానసోమేశ్వర ఆలయంలో, అన్నపూర్ణ శివాలయంలో, శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, అయ్యప్ప ఆలయంలో,శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయంలో,శ్రీవీరబ్రహ్మేంద్ర ఆలయంలో,శ్రీనగర్ కాలనీలోగల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో జ్వాలా తోరణములు,ఆకాశదీపోత్సవం,దీపారాధనలు,కార్తీకదామోదర అభిషేకములు,గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి.ఈ కార్యక్రమాల్లో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ,శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,భానుకిరణ్‌శర్మ,ప్రసాదాచార్యులు,మోపనకృష్ణమాచార్యులు,సురేంద్రశర్మ, సుధాకర్‌శర్మ,వెంకటప్రసాదాచార్యులు,వాసుదేవా

## మానవ హక్కుల వేదిక కరపత్రాల ఆవిష్కరణ

నేరేడుచర్లటౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త

ప్రతి మనిషికి ఓటు అనే హక్కును మనం రాజ్యాంగం ద్వారా కల్పించుకున్నాం.ప్రతి మనిషికి ఒకే విలువను విధించడమే లక్ష్యం అని రాజ్యాంగ నిర్మాతడా.బిఆర్.అంబేద్కర్ సూక్తిని ఆధారంగా చేసుకొని మానవ హక్కుల వేదిక రూపొందించిన కరపత్రాన్ని ఆదివారం నేరేడుచర్లలో ఆవిష్కరించారు.ఏదో ఒకరాయలే అని ఓటెయ్యకండి ఆలోచించి వేయండి అని ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చింతమళ్ల గురవయ్య,ప్రధాన కార్యదర్శి అక్కెనపల్లి వీరస్వామి,అద్దంకి దశరథ,వాస పల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## నేరాలు-దారుణాలు

### అక్రమ మద్యం స్వాధీనం, కేసు నమోదు



నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:

నేలకొండపల్లి గ్రామం నందు గల వైన్‌షాపులో అక్రమ మద్యంను నేలకొండపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఖమ్మం నుంచి అక్రమంగా మద్యం తీసుకు వచ్చి విక్రయిస్తున్నారనే ఫిర్యాదు మేరకు శనివారం రాత్రి ప్రొహిబిషన్, ఎక్సైజ్ సిఐ కే.పోశెట్టి ఆధ్వర్యంలో ఎక్సైజ్ సిబ్బంది ఆకస్మికంగా దాడి చేసి 27 మద్యం పెట్టెలను పట్టుకుని స్వాధీనం చేసుకున్నారు. ఈ అక్రమ మద్యం సాగిస్తున్న వైన్‌షాపు నిర్వాహకుల పై ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసారు.

### భద్రాద్రి రామయ్య సేవలో జబర్దస్త్ వెంకీ



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని జబర్దస్త్ కమెడియన్ వెంకీ ఆదివారం దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు స్వాగతం పలికారు. వెంకీ ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు. ఈ నేపథ్యంలో వెంకీను చూసేందుకు భక్తులతో పాటు పట్టణ ప్రజలు తరలి వచ్చారు. ఆలయ పరిసరాలతో పాటు గోదావరిని ప్రత్యక్షంగా తిలకించారు. అభిమానులతో కొద్దిసేపు సందడి చేశారు.

### ఎన్నికల ఉద్యోగులు తమ సందేహాలను నివృత్తి చేసుకోండి

భద్రాచలం, ప్రభాతవార్త :

119 భద్రాచలం నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలు ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న సందర్భంగా ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్లు, ఓట్ల జారీలో ఏమైనా సందేహాలు ఉన్నా, సహాయం కోసం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోని హెల్ప్ డెస్క్ (సహాయ కేంద్రం)ను ఏర్పాటు ఏయడం జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.మంగీలాల్ ఆదివారం ఒక ప్రకటనలో ద్వారా తెలియజేశారు. ఈ కావున ఎన్నికలలో విధులు నిర్వహించే ఉద్యోగులకు ఏమైనా సందేహాలు ఉంటే సహాయం కేంద్రం సేవలను వినియోగించుకుని తమ సందేహాలను నివృత్తి చేసుకోవాల్సిందిగా సూచించారు.

### సిసి కెమెరాలు రిపేర్ చేయించిన సర్పంచ్

బోనకల్, నవంబర్ 26, ప్రభాతవార్త

మండలంలోని కలకోట గ్రామ పంచాయతీ బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు ఇటీవల సుబాబుల్ లోడు తగలడం వల్ల వైరు తెగి పాడైపోయాయి. అయితే వాటిని ఆదివారం టెక్నీషియన్ చేత పాడైన కేబుల్ స్థానంలో కొత్త కేబుల్‌ను, కెమెరాలను సర్పంచ్ యంగల దయామణి ఏర్పాటు చేయించారు. వీటిని గతంలో పని చేసిన బోనకల్ స్టేషన్ హౌస్ కీపర్ కవిత సూచన మేరకు పైడిపల్లి కిశోర్ కుమార్ వితరణ ద్వారా సర్పంచ్ ఏర్పాటు చేయించారు. ప్రతిరోజూ మోతాదుకు మించిన సుబాబుల్ లోడులు రాకపోకల వల్ల కెమెరాలకు అనుసంధానించిన కేబుల్ వైర్లు కట్ కావడం ఇబ్బందికరంగా ఉందని, ప్రతినిత్యం ఈ ఏరియా మొత్తం టెరాబైట్స్ కెపాసిటి గల హార్డుడిస్క్‌లో సమాచారం నిక్షిప్తమై ఉంటుందని ఆమె అన్నారు.

# వీరయ్య విజయలక్ష్యంతో భద్రాచలం కాంగ్రెస్ ప్రచార హోరు





భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త: భద్రాచలం పట్టణంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆదివారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈవీఎం ఎన్నికల నమూనాతో ఈ సందర్భంగా ఓటర్లకు అవగాహన కల్పించారు. భద్రాచలం పట్టణంలోని జగదీష్ కాలనీ, లంబాడి కాలనీలలో ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర మంత్రి కోవాసి లక్మా, కాంగ్రెస్ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణలు అన్ని వార్డుల్లో విస్తృత ప్రచారం గావించారు. కాంగ్రెస్ మేనిఫెస్టో గురించి ఓటర్లకు వివరించారు. కరపత్రాలను పంచిపెట్టారు. ప్రచారం 2 రోజులే మిగిలిన కారణంగా ఆదివారం ఉదయం నుండే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యకు చేతి గుర్తుపై ఓటేయ్యాలని విజ్ఞప్తి చేశారు. పెద్ద పెద్ద కాంగ్రెస్ జెండాలతో మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు సైతం ప్రచారంలో పాల్గొన్నారు. మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీలను, అవి ఏ రకంగా ఉపయోగపడతాయో వివరిస్తూ ప్రచారం సాగింది. నాయకులు బాలస్వామి లక్ష్మీనారాయణ తెలుగుదేశం నాయకులు షేక్ అజీమ్, కొడాలి శ్రీనివాస్, కుంచాల రాజారాం, మరికొంత మంది పట్టణంలోని గొల్ల బజారు, మార్కెట్ సెంటర్‌లలో ప్రతి ఇంటికి తిరిగి ఓటర్లను చేతి గుర్తుకు ఓటు వెయ్యవలసిందిగా కోరారు. టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ గాలివీస్తోందని, కాంగ్రెస్ గెలుపు తధ్యమని, బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని, కాంగ్రెస్ పార్టీపై భద్రాచలం ప్రజలు విశ్వాసంతో ఉన్నారని, భద్రాచలం నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు దాదాపు ఖరారు అయిపోయిందని ఆయన చెప్పారు. మేనిఫెస్టో అమలు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ఊరట కలుగుతుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో భద్రాచలం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సరెళ్ల నరేష్, కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు చింతిరేల రవికుమార్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, బలుసు సతీష్, అడబాల వెంకటేశ్వరరావు, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడారి ప్రదీప్, సరెళ్ల వెంకటేష్, సుధీర్, వరుణ్, మహిళా కార్యకర్తలు వసంతాల రాజేశ్వరి, సరిత, జగ్గా కుమారి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొడాలి శ్రీనివాస్, ఎస్.కే.అజీమ్, కుంచాల రాజారాం, వసంతాల కళ్యాణి, రాసమళ్ళ రాము, జి.లక్ష్మణ్, సోంపాక నీరజ, పూదోట ప్రకాష్ రావు, తుమ్మల రాణి, అన్నం వెంకటేశ్వర రెడ్డి, రామకృష్ణ, సూదుల వీరస్వామి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి చిరునామా రేగా కాంతారావు

## -రేగాను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి-బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మోరెం భాస్కర్ రావు



సారపాక ప్రభాతవార్త: పినపాక నియోజకవర్గ అభివృద్ధికి చిరునామా రేగా కాంతారావు అని బీఆర్ఎస్ రాష్ట్ర మాజీ కార్యదర్శి మోరెం భాస్కర్‌రావు అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సారపాకలో గల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ పాలన సర్వతో ముఖాభివృద్ధితో ముందుకు సాగుతుందని, అనేక సంక్షేమ పథకాలతో బడుగు, బలహీన వర్గాలకు కేసీఆర్ ప్రభుత్వం అండదండగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. సీఎం కేసీఆర్ సారధ్యంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేశారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌ఏ అభ్యర్థి మాటలను ఓటర్లు అసహ్యించుకుంటున్నారని, రేగా కాంతారావుపై అసత్యప్రచారాలను మానుకోవాలని హితవు పలికారు. రేగా కాంతారావు ఓ విజన్‌తో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారని, నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతంలో కూడా అభివృద్ధి చేశారని తెలిపారు. పోడు భూములను పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కు, రేగా కాంతారావుకే దక్కుతుందన్నారు. రేగా కాంతారావును గెలిపిస్తే నియోజకవర్గంలో పైలట్ ప్రాజెక్ట్‌గా దళితబంధు పథకాన్ని ప్రతి దళిత కుటుంబానికి అందించడం జరుగుతుందన్నారు. 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి రేగా కాంతారావును అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు టి.రాజశేఖర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి, ఉద్యమకారులు పొడియం నరేంద్ర, కొత్తగూడెం మాజీ మండల అధ్యక్షులు బండి రాజు గౌడ్, కొత్తగూడెం టౌన్ నాయకులు రామన్, సారపాక టౌన్ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వలదాసు సాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# చిన్న అరుణాచలంలో భక్తి శ్రద్ధలతో లక్ష దీపోత్సవం

## -కృత్తికాదీపాన్ని తిలకించిన భక్తజనం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం గ్రామంలో వెలసి ఉన్న శ్రీద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రం చిన్నఅరుణాచలంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం భక్తులు భక్తి శ్రద్ధలతో వెలిగించి అరుణాచలేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో లక్ష దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే 42 అడుగుల రాతి స్థంభంపై కృత్తికాదీపం (మహాదీపం) వెలిగించారు. చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో చిన్నఅరుణాచలంలోని లక్ష దీపోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అరుణగిరి (సహస్రలింగ) ప్రదక్షణ నిర్వహించారు. కృత్రికాదీపం 40 కేజీల ఒత్తుతో తయారు చేసి దీపాన్ని వెలిగించారు. ఆలయానికి వచ్చిన భక్తులు కృతికా దీపాన్ని చూసి ఆనందంతో పరవశించారు. కార్తీక పౌర్ణమి అవ్వడంతో భక్తులు చిన్న అరుణాచల క్షేత్రానికి పోటెత్తారు.








# నేడు శ్రీసాయిసత్యవ్రతం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త: దుమ్ముగూడెం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదత్తశేషసాయి మందిరంలో సోమవారం శ్రీసాయి సత్య వ్రతం నిర్వహిస్తున్నట్లు ఆలయ అధ్యక్షుడు వి.టి.వి రమణారావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్తీక మాసం శుద్ధ పౌర్ణమి సందర్భంగా సోమవారం ఉదయం 5 గంటల నుండి సాయిబాబా మేలు కొలుపు హారతి, బాబా వారికి పాలతో అభిషేకం, నూతన వస్త్ర అలంకరణ, పుష్పాలంకరణ, బాబా వారికి అష్టోత్తర కార్యక్రమం, ఉదయం 9 గంటలకు శ్రీసాయి సత్యవ్రతం, భక్తుల గోత్ర నామాలతో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు బాబా మధ్యాహ్న హారతి, భక్తులకు అన్న సంతర్పణ, సాయంత్రం 6 గంటలకు దీపాలతో అలంకరణ, సంధ్యాహారతి, 9 గంటలకు సేజ్ హారతి, తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు, భక్తులు శ్రీసాయి సత్యవ్రతంలో పాల్గొని బాబా వారి అనుగ్రహం పొందాలని, మధ్యాహ్నం జరిగే అన్నసంతర్పణ కార్యక్రమంలో భక్తులు పాల్గొనాలని ఆలయ అధ్యక్షుడు విజ్ఞప్తి చేశారు.

# తాలిపేరు కాలువ పనులను పరిశీలించిన ఈఎన్‌సీ నాగేంద్ర



దుమ్ముగూడెం, ప్రభాతవార్త: తాలిపేరు ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ పనులను ఇరిగేషన్ శాఖ ఈఎన్‌సీ పి.నాగేంద్ర ఆదివారం పరిశీలించారు. తాలిపేరు ఎడమ కాలువపై మరమ్మత్తులు జరిగిన దుమ్ముగూడెం మండలంలోని కాటాయిగూడెం, పెద్దనల్లబెల్లి గ్రామ సమీపాల్లోని ఇటీవల మరమ్మత్తులు చేపట్టిన పనులను ఆయన పరిశీలించారు. కాటాయిగూడెం గ్రామం వద్ద రూ.13లక్షలతో, పెద్దనల్లబెల్లి గ్రామ సమీపంలో రూ.20లక్షల నిధులతో ఇటీవల అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. అట్టి పనులను ఆయన పరిశీలించారు. ఆయకట్టు రైతులకు అందుతున్న సాగునీరుపై ఇరిగేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎడమ ప్రధాన కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని మరమ్మత్తులు ఎప్పటికప్పుడు జరిపించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ వెంకటొరెడ్డి, ఈఈ రాంప్రసాద్, డీఈ మధుసూదన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధాప్యాన్ని సంతోషంగా గడపాలి

కోదాడ రూరల్,(ప్రభాతవార్త): సమస్యలను మరచిపోయి సంతోషంగా గడిపేందుకు సామూహిక పుట్టినరోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయని పెన్షనర్స్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య, కెఆర్ఆర్ కళాశాల విశ్రాంత అధ్యాపకులు మంత్రి ప్రగడ, భరత రావులు అన్నారు. ఆదివారం పట్టణంలోని పెన్షనర్స్ భవన్‌లో అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నవంబర్ నెలలో జరుపుకునే విశ్రాంత ఉద్యోగుల పుట్టినరోజు వేడుకలను సామూహికంగా కేక్ కట్ చేసి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆనందంగా, సంతోషంగా ఉంటేనే ఆరోగ్యానికి మంచిదని, ప్రేమ, ఆప్యాయత, అనురాగాలు కోరవడిన ఈ రోజుల్లో వృద్ధాప్యంలో సంతోషంగా



గడిపేందుకు ఇటువంటి సామూహిక పుట్టిన రోజు వేడుకలు ఎంతగానో ఉపయోగపడతాయి అన్నారు. అనంతరం పుట్టిన రోజు జరుపుకుంటున్న వారిని శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వై. లక్ష్మీనరసయ్య, జిల్లా కార్యదర్శి బొల్లు రాంబాబు, చిగురుపాటి వరప్రసాద్‌రావు, వెంకటేశ్వరరావు, భ్రమరాంబ, వందిరి రఘువరప్రసాద్, అమృత రెడ్డి, గడ్డం నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలంతా సైనికులలా పని చేయాలి: భాస్కరరావు

అనంతగిరి (ప్రభాతవార్త): బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలంతా సైనికులలా పనిచేసి కోదాడ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ విజయానికి కృషి చేయాలని అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ ఇన్చార్జి తుమ్మలపల్లి భాస్కరరావు అన్నారు. ఆదివారం వాయిల, సింగవరం గ్రామాలలో జరిగిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామంలో కార్యకర్తలంతా కష్టపడి పనిచేసి మల్లయ్య యాదవ్ విజయానికి కృషి చేసి ఇటీవల గ్రామంలో పార్టీలు మారిన నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు. ఈ



కార్యక్రమంలో అనంతగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి కొల్లు సుబ్బారావు, గ్రామ సర్పంచ్ బుర్రా రజిత, బుర్రా చిన వెంకన్న, పీఏసీఎస్ చైర్మన్ బుర్రా వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ బుర్రా స్రవంతి, పెద్దగొల్ల వెంకన్న, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకన్న, వార్డు సభ్యులు బొడ్డుపల్లి ప్రవీణ్, మేళ్ళ చెర్వు గురవయ్య, మన్నెం లింగయ్య, మండల యూత్ కార్యదర్శి కంటు శ్రీకాంత్, గ్రామ యూత్ అధ్యక్షుడు బొర్రా యశ్వంత్, బీఆర్ఎస్ నాయకులు కంటు చిన నాగేశ్వరరావు, గూడపూరి పున్నయ్య, కాకాని వెంకటేశ్వర్లు, దేవులప్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవం



నేరేడుచర్లటౌన్ నవంబర్ 26 (ప్రభాతవార్త): నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రామాపురంలో లయన్ క్లబ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో భారత రాజ్యాంగ దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లయన్ క్లబ్ అధ్యక్షులు చల్లా ప్రభాకర్‌రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్మన్ బట్టు మధు, మాజీ రీజియన్ చైర్మన్ సుందరి నాగయ్యలు మాట్లాడుతూ భారత రాజ్యాంగం దేశ పౌరులకు, కులాలకు, మతాలకతీతంగా రూపొందించిన గొప్ప మేధావిడా. బీఆర్. అర్‌బేద్కర్ అని తెలిపారు. భారత రాజ్యాంగం లిఖిత రాజ్యాంగం అని ఇది భారత పౌరులకు స్వేచ్ఛ, సమానత్వం, సౌభాతృత్వం కలి పించిన గొప్ప వ్యక్తి బిఆర్. అంబేద్కర్‌అని కొనియాడారు. భారత రాజ్యాంగంపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులందరు మీ తల్లిదండ్రుల యొక్క ఓటును ఖచ్చితంగా వేసే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటప్పయ్య అధ్యక్షత వహించగా లయన్ క్లబ్ ఛార్టర్డ్ ప్రెసిడెంట్ కొణతం సీతారాంరెడ్డి, జోన్ చైర్మన్ యడవెల్లి సత్యనారాయణరెడ్డి, మాజీ క్లబ్ అధ్యక్షులు సుంకర క్రాంతికుమార్, క్లబ్ సభ్యులు జి. రంగారెడ్డి, విశ్వనాథ్, రవీందర్‌రెడ్డి, ఎస్‌కె. యూసఫ్, ఉపాధ్యాయులు ఎ. అయోధ్య, పి. భరత్‌కుమార్, వి. సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



మఠంపల్లి నవంబర్ 26 (ప్రభాతవార్త): ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణ చార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు



మఠంపల్లి నవంబర్ 26 (ప్రభాతవార్త): మండలవ్యాప్తంగా కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తులు ఆదివారం భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. చౌటపల్లి, ఎదవీడు, మఠంపల్లి, మట్టపల్లి శివాలయాల్లో భక్తులు కార్తీక పౌర్ణమి వేడుకల సందర్భంగా స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు దేవాలయాల్లో కార్తీక దీపాలను వెలిగించి మొక్కులు చెల్లించుకున్నారు. మట్టపల్లి మహాక్షేత్రం లోని శివాలయంలో శ్రీపార్వతి రామలింగేశ్వరస్వామివారి కళ్యాణం, జ్వాలా తోరణం కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలనుండి భక్తులు పెద్దసంఖ్యలో ఆలయాలకు చేరుకొని పూజలల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, అర్చకులు మార్తి దుర్గాప్రసాద్, లక్ష్మీనర్సింహమూర్తి, నాగభూషణం, అర్చకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమూల్యమైన ఓటును అమ్ముకోవద్దు

మునగాల, (ప్రభాతవార్త): అమూల్యమైన ఓటు హక్కును అమ్ముకోవద్దని పద్మశాలి సంఘం నాయకులు గద్దె సత్యనారాయణ అన్నారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ .. ఎన్నికల సమయంలో అభ్యర్థుల ఎన్నికలో ఓటు హక్కు కీలకమైందని, ఓటును నోటుతో అమ్ముకోకుండా పవిత్రమైన ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచనతో ప్రజాస్వామ్య విలువలను కాపాడే విధంగా ఓటును వినియోగించుకున్నట్లు అయితే ఓటరు యొక్క మానసిక సంతృప్తితో పాటు ఓటు సద్వినియోగం చెందుతుందని అన్నారు. రాజకీయ నాయకులు డబ్బులకు మారేతారే తప్ప, ఓటరు మారడనే నానుడి వచ్చే విధంగా ప్రజలే తగిన విధంగా ఓటును వినియోగించుకుని అభ్యర్థి


# అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదానం

అనంతగిరి (ప్రభాతవార్త): తెలంగాణ శబరిమలగా విరజిల్లుతున్న అనంతగిరి శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప సన్నిధిలో సోమవారం నుండి 48 రోజుల పాటు భక్తులకు అందించే నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం 35వ రోజు నిర్వహ్నుం కొనసాగింది.



ఆదివారం మొఘలాయికోట వాస్తవ్యులు సింగారెడ్డి కార్తీక్ రెడ్డి, చందనలు వారి పుట్టిన రోజు సందర్భంగా దాతలుగా వ్యవహరించారు. సుమారుగా 150 మంది అయ్యప్పలు స్వామి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు, యరసాని రవి, పాలిక నరసింహారావు, రామకృష్ణ, అంతయ్య, సతీష్, ఆశీర్వాదం, బాలకృష్ణ, అప్పిరెడ్డి, అయ్యప్ప స్వామి దీక్ష స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లో భారీ చేరిక



మునగాల, (ప్రభాతవార్త): మునగాల మండలం కేంద్రంలో బీఆర్ఎస్ సమావేశంలో మండల కేంద్రంలో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లోకి ఆదివారం భారీగా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ పార్టీ కండువాలు కప్పుతూ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ముస్లిం, మైనార్టీ సభ్యులు, ముస్లిం సోదరులు, తదితర రాజకీయ పార్టీ నాయకులు చేరారు. ఈ కార్యక్రమంలో పాషా, సైదా, జాని, హుస్సేన్, నాగుల్‌మీరా, నాగుల్‌పాషా, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పథకాలే శ్రీరామ రక్ష

మునగాల, (ప్రభాతవార్త): తెలంగాణ ప్రజలకు కేసిఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు శ్రీరామరక్షగా ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో తాడ్వాయి, మునగాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ గెలుపు కోసం గ్రామ స్థాయి నుండి ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వం నిరుపేదలకు కావాల్సిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కటి ప్రవేశపెట్టిందని అన్నారు. గత పాలకులు చేయనటువంటి పనులను కేసిఆర్ చేసి ప్రజలకు సుపరిపాలన అందించారన్నారు. రైతు సంక్షేమం కోసం కేసిఆర్ ముందుండి నడిపిస్తున్నారని అన్నారు. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి రూ. 5లక్షల భీమా, కళ్యాణలక్ష్మి, రైతు బంధు, రైతు భీమా, తదితర సంక్షేమ పథకాలు చేపట్టి ప్రతి ఇంటా పథకాలు సమర్థవంతంగా అమలు చేసిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చేందుకు ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సుంకరి అజయ్‌కుమార్, కట్ట సతీష్, రమేష్, తుడుం కృష్ణ, ఎల్.పి. రామయ్య, ఉపేందర్, ఆంజనేయులు, ఉపేందర్, తొగరు సీతారాములు, పాల్గొన్నారు.




## రాజ్యాంగ రక్షణ నిజమైన దేశభక్తి

-ప్రకృతి ఆశ్రమంలో రాజ్యాంగ దినోత్సవ సదస్సు



కొత్తగూడెం, నవంబర్ 26 - ప్రభాతవార్త: భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవడమే నిజమైన దేశభక్తి అని పలువురు వక్తలు కొనియాడారు. ఆదివారం సాయంత్రం బస్టాండ్ సెంటర్ సమీపంలోని ప్రకృతి ఆశ్రమంలో బాంసెఫ్, జనవిజ్ఞాన వేదిక, బహుజన విజ్ఞాన వేదికల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ దినోత్సవ సదస్సులో ఆయా సంస్థల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు. యావత్ భారత ప్రజల పవిత్ర గ్రంథమైన భారతదేశ రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే ప్రతీ భారతయుడి ప్రాథమిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ మార్గంలో ఎదురయ్యే దుష్టశక్తులను ఎదుర్కోవడమే దేశ సేవ అని, ఇంతకంటే వేరే మార్గమే లేదని అన్నారు. 1947లో బ్రిటీష్ వారి నుంచి మన భూభాగానికి మాత్రమే స్వాతంత్ర్యం వచ్చిందని, అనంతరం రాజ్యాంగకమిటీ నేతృత్వంలో అంబేద్కర్ రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజుల పాటు రాజ్యాంగాన్ని రచించారని అన్నారు. జనవరి 26న రాజ్యాంగం అమలై మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో బక్కుల కృష్ణయ్య, పురుషోత్తమరావు, సింగరేణి జీఎం వెంకటేశ్వర్లు, ఏజీఎం గోనె శ్రీకాంత్, జేవీవీ, బాంసెఫ్ నాయకులు జెబీ శౌరి, మారపాక రమేష్, సుగుణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడిగా ఉడుతా వెంకటేశ్వరరావు



జూలూరుపాడు, నవంబర్ 26 - ప్రభాతవార్త: మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కల్యాణ మంటపంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు పెండ్యాల విజయభాస్కర్ అధ్యక్షతన నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా కాకర్ల గ్రామానికి చెందిన ఉడత వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా బండారి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా తొండపు పార్థసారథి, ఉపాధ్యక్షులుగా పెండ్యాల నగేష్, కే శేఖర్, కొదుమూరి సతీష్, సహాయ కార్యదర్శులుగా ఉడత వినయ్, నంగునూరు సాయి, కార్యవర్గ సభ్యులుగా వందనపు సుబ్బు, పట్టణ అధ్యక్షులుగా ఉడతా వేణుగోపాలరావులను ఎన్నుకునారు. ఈ సమావేశంలో పెండ్యాల ప్రసాదరావు, తొండపు సుబ్బారావు, కొదుమూరి భానుప్రకాష్, రాష్ట్ర రాజకీయ కమిటీ వైస్ ప్రెసిడెంట్ వందనపు సత్యనారాయణ, రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షులు మహంకాళి గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ గ్రామాల్లో పోలీసుల కవాతు

*గంగారం, నవంబర్ 26, ప్రభాతవార్త*

మండలం లోని మడగూడ, గంగారం గ్రామాల్లో ఆదివారం గంగారం పోలీసులు కేంద్ర సాయుధ బల గాలతో కలిసి కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ దిలీప్ మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా భరోసా కల్పించేందుకు పోలీసు బలగాలు గ్రామాల్లో కవాతు నిర్వహించడం జరుగుతున్నదన్నారు. మండల ప్రజలు ఈనెల 30న జరిగే ఎన్నికల పోలింగ్‌లో నిర్భయంగా పాల్గొని తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

# మోసగాళ్లను ప్రజలు నమ్మరు..

ప్రజల అభివృద్ధి, సంక్షేమమే నా లక్ష్యం

నియోజకవర్గంపై బాధ్యత మరింత పెరిగింది

ప్రజా సేవకే నా జీవితం అంకితం

తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయను

కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి

ఎన్నికల ప్రచారంలో వనమా వెంకటేశ్వరరావు, ఎడవల్లి, కోనేరు

కొత్తగూడెం, నవంబర్ 26 - ప్రభాతవార్త: ఓట్ల కోసం నోట్లు పట్టుకొని వస్తున్న మోసగాళ్లను కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు నమ్మరని అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న ప్రజలకు అపారమైన విశ్వాసం ఉందని, అభివృద్ధే నా లక్ష్యమని కొత్తగూడెం బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీలో జరిగిన ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ, కోనేరు సత్యనారాయణతో కలిసి విస్తృత ప్రచారం చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో తన గెలుపు కోసం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకరక్తలు ప్రజలు కష్టపడుతున్న తీరు నియోజకవర్గంలో తన బాధ్యతను మరింత పెంచిందన్నారు. ప్రాజసేవకే తన జీవితం అంకితం అన్నారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సాయశక్తులా నియోజకవర్గ అభివృద్ధి లక్షనయంగా పనిచేస్తామన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధినద కోసం నిరంతరం కృషి చేశానని, రాబోయే రోజుల్లోనూ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధిలో తీర్చిదిద్ది అగ్రభాగంలో నిలుపుతానన్నారు. మున్సిపాలిటీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులను సమకూర్చానన్నారు. కిన్నెరసాని తాగునీటి పథకానికి రూ.46 కోట్లతో కొత్త పైప్‌లైన్ల ఏర్పాటు చేసిన ఘనత తనకే దక్కుతుందన్నారు. 36 వార్డుల్లో రోడ్లు, డ్రైన్లు, రాజీవ్‌పార్కు అభివృద్ధి, క్రీడాకారుల కోసం ప్రాంగణాలను ఏర్పాటు చేశామని అన్నారు. బీడు భూములకు సాగునీరు, 24 గంటల కరెంట్ లేక రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని నేడు అలాంటి బాధలు లేవని, ఎటుచూసినా చుట్టూ నీరు పంట పొలాలు కనిపిస్తున్నాయని కొనియాడారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, సీఎం కేసీఆర్‌రూపొందించిన మేనిఫెస్టో అద్భుతంగా ఉందని కేసీఆర్ బీమా పథకం ఇంటికి ధీమాగా మారబోతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.





## గణేష్ టెంపుల్‌లో జ్వాలా తోరణం

కొత్తగూడెం, నవంబర్ 26 - ప్రభాతవార్త: స్థానిక ఎంజీరోడ్‌లోని శ్రీ విజయవిఘ్నేశ్వర స్వామి దేవస్థానంలో ఆదివారం రాత్రి కార్తీక పౌర్ణమి సందర్భంగా జ్వాలాతోరణం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని దీపాలు వెలిగించారు. స్వామివార్లను, అమ్మవార్లను దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ఈవో సులోచన, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నేడు కార్తీక పౌర్ణమి

**- ఓ వైపు వ్రతాలు.. మరోవైపు దీపారాధనలు..**

**- ఆలయాల్లో పూజలకు ఏర్పాట్లు**

పరకాల- ప్రభాతవార్త

కార్తీక మాసంలో వచ్చే కార్తీక పౌర్ణమికి ప్రత్యేక విశిష్టత ఉంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న శివ, వైష్ణవ, శక్తి పీఠాలన్నీ మారుమ్రోగనున్నాయి. ప్రధానంగా కార్తీక సోమవారం రోజే కార్తీక పౌర్ణమి రావడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో ఆలయాలన్నీ కార్తీక దీపాలతో కార్తీక శోభ సంతరించుకోనున్నాయి. సూర్యోదయానికి ముందే మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపాలు వెలి గించేందుకు ఆయా ప్రాంతాల్లోని శివాలయాలకు చేరు కుంటారు. దీంతో ఆలయాలన్నీ కార్తీక దీపకాంతులతో వెలు గొందనున్నాయి. ఆలయ ప్రాంగ ణంలో మట్టి ప్రమిదలు, ఉసిరికాయ, నిమ్మ కాయ పరిదల్లోనూ మరికొందరు పిండి ప్రమి దల్లోనూ నెయ్యి, నువ్వుల నూనెతో దీపాలు వెలిగించి తమ కోర్కెలు తీర్చాలని, కొందరు కోర్కెలు తీరాయని మరికొందరు మొక్కు కుంటారు. ముఖ్యంగా శివునికి ప్రీతిపాత్రమైన జ్వాల తోరణ కార్యక్రమం రాత్రి 7గంటల నుంచి ఆల యాల్లో వైభవోపేతంగా చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఈ కార్యక్రమాన్ని చూసేం దుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయాల లోపల ఆలయాల ఆరుబయట ప్రాంతాల్లో ఉండి జ్వాలాతోరణ కార్యక్రమం కనులారా చూసేందుకు తగిన చర్యలు తీసుకున్నారు. కాగా శివాలయాలతో పాటు వైష్ణవ అమ్మవారి ఆలయాలు, తదితర దేవాలయాల్లో కూడా మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపాలను వెలిగిస్తారు. పౌర్ణమిని పురస్క రించుకొని ఆలయాల్లో ఉదయం మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, కుంకుమార్చన, మంగళహారతి తదితర పూజా కార్యక్రమాలు ఆల యాల ప్రధాన అర్చకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తారు. మహిళలు తలస్నానాలు చేసి సూర్యోదయానికి ముందు సూర్యోదయానంతరం సమీప శివాలయాల్లో దీపాలను వెలిగించేందుకు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకుంటారు. ప్రధానంగా కార్తీక పౌర్ణమి రోజు పరకాల పట్టణంలోని భవానీ కుంకుమేశ్వరస్వామి ఆలయం, శివాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కోమాళ్లపల్లి సంపత్‌కుమార్‌శర్మ,



వెంకటేష్‌కుమార్‌శర్మల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు తదితర కార్యక్రమాలు నిర్వహి స్తారు. అలాగే గుడిమిట్ట శివాలయం, భక్తాంజ నేయ స్వామి ఆలయం, దక్షిణముఖ అంజనేయ స్వామి దేవాలయం, కన్యకా పరమేశ్వరి ఆలయం, సాయిబాబా దేవాలయంలో కార్తీకపౌర్ణమి దీపోత్స వం జ్వాలాతోరణ కార్యక్ర మాలు నిర్వహిస్తారు. అన్ని ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లు చేశారు.

## ఓటుహక్కు ద్వారా రాజ్యాంగాన్ని రక్షించండి

*ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 ప్రభాతవార్త :*

ప్రపంచ చరిత్ర జ్ఞానపుటల్లో డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రాజ్యాంగానికి ప్రత్యేకస్థానం ఉందని అంబేద్కర్ ఆశయ సాధన సారథులు ఆచార్య సమ్మయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భారతదేశ త్రివర్ణ పథకానికి ప్రతి రూపము డాక్టర్ బీఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం, దేశ ప్రజల ఆత్మగౌరవం, భారతదేశ త్రివర్ణ పథకం, దేశ ప్రజల రక్షణ భారత రాజ్యాంగం, అవివేకపు ఆలోచనలు అంతర్ భూభాగంలో కలిపివేయగల శక్తి అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని అక్షరాలకు కలదని, సామాన్యులకు ఓటువేసే హక్కు అంబేద్కర్ కల్పించగా సామాన్యుల ఓట్లతో చలామణి అవుతున్న నాయకులు రాజ్యాంగ సంస్కరణ సవరణల అమలు కృషిని పెడచెవి పెడుతున్నారని, సర్వజాతి మానవాళికి జాతీయ పతాకం ఎంత ప్రధానమో రాజ్యాంగ హక్కుల ప్రతిరూపం కూడా అంతే ముఖ్యం అన్నారు. నేను సైతం రాజ్యాంగ రక్షణలో పోరాట యోధునిలా శక్తివంచన లేకుండా కృషి సల్పగల సమర్థవంతమైన పాత్ర పోషించగలనని ఆశిస్తూ అలాంటి ఆచరణ అమలుకోసం మనమందరం సిద్ధంగా ఉండాలన్నారు.



# ఆరూరికే బ్రహ్మరథం పట్టిన మండల ప్రజలు



**హసన్పర్తి నవంబర్ 26 ప్రభాతవార్త:** ఈనెల 30న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో 66వ డివిజన్ హసన్పర్తి మండల ప్రజలు ఆరూరి రమేష్ కు భ్రమరతం పడుతున్నారు. ఎన్నికల ప్రచార సభలకు గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున హాజరై ఆరోరి రమేష్ విజయాన్ని ఆకాంక్షిస్తూ బతుకమ్మలతో స్వాగతం పలుకు తున్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి రమేష్ మాట్లాడుతూ డివిజన్లో సుమారు 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు అంతేకాకుండా కిడ్స్ క్రాస్ నుంచి అనంతసాగర్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం సైతం సాంక్షన్ చేసుకొని ఉన్నామని గుర్తు చేశారు ప్రజలు మరోసారి అత్యధిక మెజారిటీతో తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఇతర పార్టీ నాయకులు మేము వస్తే అన్నీ చేస్తామని ప్రజలకు హామీ ఇస్తున్నప్పటికీ తాను మాత్రం చేసిన అభివృదద్ధిని చూడమని కోరుతున్నానని కోరారు. కల్లిబిల్లి మాటలు చెప్పే నాయకులను నమ్మి సమగ్రంగా జరుగుతున్న అభివృద్ధికి ఆటంకాలు కలిగించవద్దని రాబోయే 30వ తారీకు జరిగే ఎన్నికల్లో గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాలిశెట్టి శ్రీధర్, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ లలిత యాదవ్, ఏనుగుల రాకేష్ రెడ్డి, కందుకూరి చంద్రమైహన్, ఏసంత్పరం సురేందర్ రెడ్డి, పిట్టల కుమార స్వామి, గోపరాజు యాదగిరి, గోపరాజు నరసయ్య, గోపరాజు డాన్స్ కుమార్ స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు రజిని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరెంట్‌పై మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి 'ఖబడ్దార్'

**-రైతు సంక్షేమానికి బిఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**-తన హయాంలోనే మండలంలో అభివృద్ధి**

**-మండలంలో జోరుగా కొనసాగిన పెద్ది ప్రచారం**

**చెన్నారావుపేట, నవంబర్ 26, ప్రభాతవార్త** కరెంటు సరఫరాపై ఇప్పటి వరకు స్పష్టత లేక పూటకో మాట్లాడుతున్న రేవంత్‌రెడ్డి ఖబడ్దార్



అంటూ నర్సంపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. మూడో విడుత ఎన్నికల ప్రచారం మండలంలోని పాపయ్యపేట, బోజర్వు, పుల్లయ్యబోడుతండా, తిమ్మరాయినిపహాడ్, జోజిపేటనారాయణతండా, రాజీవ్‌నగర్‌కాలనీ, లింగ్యతండా, అక్కల్‌చెడ



చెన్నారావుపేట, పాతముగ్ధుంపురం గ్రామాల్లో ఆదివారం కొనసాగింది. ఆయా గ్రామాలు, గిరిజన తండాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిని బోనాలు బతుకమ్మలతో స్వాగతించారు. అలాగే తిమ్మరాయిని పహాడ్‌లో గ్రామ సర్పంచ్ కొండవీటి పావని ప్రదీప్ కుమార్‌ల ఆధ్వర్యంలో గజ మాలతో సన్మానించగా గ్రామ సమీపంలోని పంట పొలాల వద్ద మహిళా కూలీలతో పెద్ది ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రైతులకు 24గంటల ఉచిత కరెంటుతో పాటు రైతుబంధు, రైతు భీమా అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌దే అన్నారు. అలాంటిది అవగాహన లేక రైతులకు మూడు గంటల విద్యుత్ సరఫరా ఇస్తామని కాంగ్రెస్ పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఇలాంటి వాఖ్యలను ప్రజలు తమ ఓటుతో తిప్పికొడుతారన్నారు. కాంగ్రెస్ పార్టీలో నేటికి ఎలాంటి స్పష్టమైన హామీలు లేవన్నారు. ముఖ్యమంత్రి కోసమే ఎంతో మంది పోటీ పడుతున్నారన్నారు. రాష్ట్రానికి కేసిఆర్ అని తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని పేర్కొన్నారు.

**-కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం....**

నాడు దశాబ్ధాల పాటు రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి ఏమిలేదన్నారు. హత్యారాజకీయాలు, అరాచకాలు రాజ్యమేలేటివన్నారు. పదువులు ఉన్నా లేకున్నా తన జీవితం ఎల్లప్పుడు ప్రజాసేవకే అంకితం అన్నారు. అంతే తప్పా ఈ మండలానికి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి కేవలం ఎన్నికల ముందే గ్రామాలకు వస్తాడ న్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రవీందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పత్తినాయక్, బాల్నె వెంకన్న, బుర్రి తిరుపతి, బద్దునాయక్, కుండె మల్లయ్య, తూటి శ్రీనివాస్, ఎండి రఫీ, రాంరెడ్డి, కంది కృష్ణ చైతన్య, సర్పంచ్‌లు లక్ష్మి విజయ బిక్షపతి, సమ్మునాయక్, పావని ప్రదీప కుమార్, విజయరాణి బాలజోజి, అరుణ వీరాసింగ్, లావణ్య సాంబ య్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ ఉపాధ్యాయులకు అండగా ఉంటా....

**బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్‌రావు....**

**తొర్రూరు,నవంబర్ 26,ప్రభాతవార్త,** ప్రైవేటు ఉపాధ్యాయులకు అండగా ఉంటానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.ఆదివారం స్థానిక ఎల్‌వైఆర్ గార్డెన్‌లో దయాకర్ రావు గెలుపే లక్ష్యంగా ప్రైవేటు స్కూల్స్ ఆధ్వర్యంలో ఆత్మియ సమ్మేళనం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రైవేటు స్కూల్స్ యజమాన్యం, ఉపాధ్యా యుని, ఉపాధ్యా యులు ప్రతి ఒక్కరు దయన్న గెలుపుకు సహకరి స్తామని వారి సంపూర్ణ మద్ధతు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



హాజరైన ఎమ్మెల్యే అభ్యర్థి దయాకర్ రావు మాట్లాడుతూ మీరంతా చదువుకున్న మేధావులని బిఆర్ఎస్ ప్రభుత్వం రాకముందు ప్రభుత్వం వచ్చాక తేడాను మీరు గమనించాలని కావున రాబోయే ఎన్నికల్లో మంచి చేసిన ప్రభుత్వాన్ని ఎనుకుంటారని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు.తొర్రూరు పట్ట ణానికి చేసిన అభివృద్ధి పనులను గుర్తించాలని





ఇప్పటికే తొర్రూరును ఆర్‌డిఓ డివిజన్, మున్సిపాలిటీ, వందపడకల ఆసు పత్రిని తీసుకొచ్చామని రాబోయే రోజుల్లో ఇంజనీరింగ్ కళాశాల కూడ తీసుకొ స్తామని కరోనా సమయంలో ప్రతి ప్రైవేటు ఉపాధ్యా యులకు నిత్య వసర సరుకులు పంపిణి చేశానని ప్రతి ఒక్కరికి హెల్త్ కార్డ్స్ ఇప్పించే విధంగా కృషి చేస్తానని తెలిపారు.అదే విధంగా ఇప్పటికి స్థలం ఉండి ఇల్లు కట్టుకున్న వాళ్ళకి ఐదు లక్షల గృహలక్ష్మి పథకం కిందా ఇస్తామని అలాగే మైనార్టి బీసీలకి బిసి బంధు,దళితులకు దళిత బంధు,గిరిజనులకు గిరిజన బంధు ఇప్పిస్తానని ఆయన హామి ఇచ్చారు.మాయ మాటలు చెప్పే కా ంగ్రెస్ అభ్యర్ధిని మోసపూరిత వాగ్ధానలు చేస్తున్నారని కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాలల్లో ఇప్పటికే ప్రజలు మోసపోయామని గుర్తిస్తున్నారన్నారు. అలాంటి దుస్థితి మన దగ్గర రాకుండా చూసు కోవాలని అభివృద్ధి చేసిన ప్రభుత్వానికి మీ అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి అత్యధిక మెజార్టితో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వికాస్, లిటిల్‌ఫ్లవర్, ఆర్యభట్ట, అభ్యాయస్, రత్న, పిఎస్ఆర్,స్కూల్స్ కర స్పాండెంట్లు తాళ్లపల్లి రమేష్,హనుమాండ్ల దేవేందర్ రెడ్డి,నీలకూర్తి మధుకర్‌రెడ్డి,నరేష్ రెడ్డి,రమేష్, పొనుగోటి సోమేశ్వర రావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.





## అయ్యప్పస్వామి గుడిలో కార్తీకమాసం పూజలు



**పాల్వంచ, నవంబర్ 26 – ప్రభాతవార్త:** పాల్వంచలోని అయ్యప్పస్వామి ఆలయంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయ కమిటీ సభ్యుడు కనగాల రాంబాబు స్వామి పిలుపు మేరకు లింగాకారం ముగ్గులు వేసి దీపాలు వెలిగించారు. శ్రీరాం సీతారాం సేవాదళ్ సభ్యులు పూజల్లో పాల్గొన్నారు. వరనతక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, సీతారామాలయ భజన మందిరం మాజీ ధర్మకర్త, గుబ్బ దుర్గ, బొడ్ల ఇందిరా, కవిత, కమల, శిరీష; సునీత, శ్రీవల్లి తదితరులు పాల్గొన్నారు.

## కేటీపీఎస్‌లో భారత రాజ్యాంగ దినోత్సవం



**పాల్వంచ, నవంబర్ 26 – ప్రభాతవార్త:** పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల కర్మాగారంలో చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో 5వ దశ ఎంసీఆర్ హాల్‌లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీఈతో పాటు ఎస్ఈలు వి.వెంకటేశ్వర్లు, టి.సత్యనారాయణ, పి.కృష్ణ, ఎస్పీఎఫ్ ఆర్ఐ రత్నారావు పాల్గొన్నారు. రాజ్యాంగాన్ని, రాజ్యాంగ స్ఫూర్తిని వివరించారు.

## మాయ మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దు

**గూడూరు, నవంబర్ 26, ప్రభాతవార్త** ఎన్నికల వేళ ప్రజల ముందుకొచ్చి కల్లబొల్లి హామీలు వల్లిస్తున్న కాంగ్రెస్, బిజెపిల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని రాష్ట్ర స్త్రీశిశుసంక్షేమశాఖ మంత్రి సత్యవతిరాథోడ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని గుండెంగ ప్రాంతంలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చావు నోట్లో తల దూర్చి తెలంగాణాను సాధించి ఈ పదేళ్ల పాలనలో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి, అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేసిన సిఎం కెసిఆర్ ప్రభుత్వాన్నే తిరిగి రాష్ట్రంలో ఏర్పాటు చేసుకోవాలని కోరారు. బిఆర్ఎస్‌ను గెలిపించుకోకుంటే రాష్ట్రం అంధకారంలో మునిగిపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థితో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డి, బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, ఎండి కాసిం, ఆరె వీరన్న, బోడ కిషన్, ముక్కా లక్ష్మణ్‌రావు, సురేందర్, శివ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌పైనే ప్రజలకు విశ్వాసం ఉంది

**- ప్రతిపక్షాలను నమ్మే పరిస్థితి లేదు**
**- కొత్తగూడెం మున్సిపాలిటీలో వనమా ఎన్నికల ప్రచారం**





**కొత్తగూడెం, నవంబర్ 26 – ప్రభాతవార్త:** అన్ని వర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్‌పైనే ప్రజలకు అపారమైన విశ్వాసం ఉందని కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం మున్సిపాలిటీ పరిధిలోని 16, 17, 18, 19, 20, 21, 22 వార్డుల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశానని, రాబోయే రోజుల్లోనూ మున్సిపాలిటీ అన్ని విధాలుగా అభివృద్ధిలో తీర్చిదిద్ది అగ్రభాగంలో నిలుపుతానని అన్నారు. మున్సిపాలిటీ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వసతులను సమకూర్చానని అన్నారు. కిన్నెరసాని తాగునీటి పథకానికి రూ.44 కోట్లతో కొతనత పైప్‌లైన్లు ఏర్పాటు చేసిన ఘనత తనకే దక్కుతుందని వివరించారు. 36 వార్డుల్లో 14 ఆర్థిక సంఘం నిధులు రూ.13 కోట్లతో సీసీ రహదారులు, రాజీవ్ పార్కు అభివృద్ధి, క్రీడాకారుల కోసం ప్రాంగణాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నో ఏళ్లుగా వర్షాకాలంలో మొర్రేడు పరివాహక ప్రాంతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దాన్ని దృష్టిలో ఉంచుకొని రూ.35 కోట్లతో నిధులు మంజూరు చేసి వారికి ఇబ్బంది లేకుండా చేయగలుగుతున్నామని, మున్సిపల్ ప్రతీ వార్డులో కౌన్సిలర్ల చొరవతో ఎపనపటి సమస్యలు అప్పుడు పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకున్నామన్నారు. కొత్తగూడెం మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. కొత్తగూడెం, రామవరంలో వంద పడకలతో మాతాశిశు కంప్రదం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. అన్ని రకాల వైద్యసేవలు అందుబాటులోకి రావడంతో ప్రజలకు నేడు ఖరీదైన వైద్యం అందుతుందన్నారు. మాతాశిశు మరణాలు జరగకుండా ఎంసీహెచ్ ఆస్పత్రిలో టిఫా స్కానింగ్‌ను కూడా అందుబాటులోకి తెచ్చామని అన్నారు. తల్లిబిడ్డలు ఆరోగ్యంగా ఉండాలని, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను అందజేస్తున్నామని, దీనిద్వారా ఎంతో మంది మహిళలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. అదే విధంగా రూ.4 కోట్ల వ్యయంతో రేడియాలజీ హబ్‌ను కూడా అందుబాటులోకి తీసుకొచ్చామని వనమా వివరించారు. రోగులకు సిటీ స్కాన్, మమోగ్రామ్, ఎక్స్ రే, టుడీ ఎకో పరికరాలను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత తనదేనన్నారు. కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రిలో వంద మంది వరకు ఇక్కడ డయాలసిస్ చేసుకునే వెసలుబాటును తన హయాంలో కల్పించాలని చెప్పారు. పట్టణాలు, పల్లెల అభివృద్దే లక్ష్యంగా సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని అన్నారు. ఏళ్ల నుంచి అభివృద్ధికి నోచుకొని గ్రామాలు, పట్టణాలు నేడు కళకళలాడుతున్నాయని అన్నారు. బీడు భూములకు సాగునీరు, 24 గంటల కరెంట్ లేక రైతులు ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని, నేడు అలాంటి బాధలు లేవని, ఎటుచూసినా చుట్టూ నీరు పంట పొలాలు కనిపిస్తున్నాయని అన్నారు. పార్టీలకు అతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలను నేరుగా లబ్దిదారులకు అందిస్తున్న ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. ప్రజల అండదండలతో నియోజకవర్గ అభివృద్ధి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని, ప్రతీ ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజాఊర్టతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.



## పొదెం వీరయ్య సతీమణి పద్మ ఎన్నికల ప్రచారం

**-లక్ష్మీనగరంలో ప్రచారంలో నిర్వహించిన పొదెం పద్మ**

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :** భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే పొదెం వీరయ్య సతీమణి పొదెం పద్మ ఆదివారం సాయంత్రం లక్ష్మీనగరం గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే బడుగు, బలహీన వర్గాలకు, పేద ప్రజలను న్యాయం జరుగుతుందని, జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఆరు గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ప్రజలు, కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. వచ్చే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్యను గెలిపించాలని ఆమె కోరారు. లక్ష్మీనగరం గ్రామంలో ఉన్న శ్రీదాసాంజనేయస్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లంకా శ్రీనివాసరావు, పిలకా వెంకటరమణారెడ్డి, శిరపు అప్పలరెడ్డి, బత్తుల శోభన్‌బాబు, ఎంపీటీసీ మద్ది వనజ, మద్ది రాము, లంకా శివ, వేమనారెడ్డి, సందీప్‌రెడ్డి, మద్ది కుమారి, నల్లగడ్ల రమేష్, గద్దల శ్రీను, కొడుతూరి చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## మామ గెలుపు కోసం కోడలి ప్రచారం

**చుంచుపల్లి, నవంబర్ 26 – ప్రభాతవార్త:**



కాంగ్రెస్, టీడీపీ, టీజేఎఫ్, సీపీఎం, ప్రజా సంఘాలు బలపరుస్తున్న సీపీఐ అభ్యర్థి, తన మామగారైన కూనంనేని సాంబశివరావు గెలుపును కాంక్షిస్తూ మండలంలోని బదావత్‌తండా, ఎన్‌కేనగర్‌లో ఆదివారం ఆయన కోడలు ఇంటింటి ప్రచారం చేశారు. ప్రతీ గడపకు వెళ్లి కంకి కొడవలి గుర్తుపై మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో తన మామ కూనంనేని సాంబశివరావును గెలిపించాలని అన్నారు. కొత్తగూడెం అభివృద్ధి జరగాలంటే కూనంనేని ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బదావత్ వెంకన్న, సర్పంచ్ సుగుణ, ఉప సర్పంచ్ మహేష్ పాల్గొన్నారు.

# మీకు అండగా ఉంటా.. ఆశీర్వదించండి...

**-పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 26 :** అన్ని వర్గాల ప్రజలు బీఆర్ఎస్ పార్టీని ఆశీర్వదించాలని అన్ని విధాలుగా మీకు అండగా ఉంటానని పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు మండల కేంద్రంలో భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ డ్రైవర్స్ అసోసియేషన్, లారీ ఓనర్స్ యూనియన్ అసోసియేషన్, కోల్ ట్రాన్స్‌పోర్టు యూనియన్ అసోసియేషన్, గుమస్తాల యూనియన్ అసోసియేషన్ , బొగ్గు ముఠా యూనియన్ అసోసియేషన్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రతి ఒక్క అసోసియేషన్‌కు తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని బీఆర్ఎస్ పార్టీకి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. తొలుత ఆయా అసోసియేషన్ల నాయకులు బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావును కలిసి తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆయా అసోసియేషన్ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 'జలగం' కోసం కదిలిన 'బలగం'...

**- ఇంటింటి ప్రచారంలో జలగంను ఆదరిస్తున్న జనం**
**- మీ వెంటే ఉంటామంటూ భరోసా**
**- స్వచ్ఛందంగా ప్రచారంలో పాల్గొంటున్న ప్రజలు**
**- 'సింహం'కు తిరుగులేదని నినదిస్తున్న కార్యకర్తలు**



**కొత్తగూడెం, నవంబర్ 26 – ప్రభాతవార్త:** ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి జలగం వెంగళరావు తనయుడు, కొత్తగూడెం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, సింహం గుర్తుపై పోటీ చేస్తున్న జలగం వెంకటరావు ప్రచారంలో దూసుకుపోతున్నారు. జలగం ప్రచారాన్ని చూసిన వారంతా 'వార్ వన్‌సైడ్' అయిపోయిందని, జలగం గెలుపును ఎవరూ ఆపలేరంటూ చెప్పకనే చెప్తున్నారు. అన్ని వర్గాల ప్రజల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నదే తన లక్ష్యం అని, తన గుర్తు అయిన సింహం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని జలగం వెంకటరావు అభ్యర్థించారు. తాను ఎమ్మెల్యేగా పనిచేసిన సమయంలో చందాలు, దందాలు లేని కొత్తగూడెంను అందరికీ పరిచయం చేశానని, కానీ ఇప్పుడు కొత్తగూడెంలో చందాలు, దందాలు లేనిదే ఏ పని కూడా జరగడం లేదని, రౌడీయిజం పెంచిపోషించే నాయకులను నమ్మవద్దని, అలాంటి వారి వల్ల ప్రజలు ఎప్పుడూ ముప్పు ఉంటుందని అన్నారు. నిజంగా అభివృద్ధిని కోరుకునే వారు అయితే సింహం గుర్తుపై ఓట్లు వేయాలని ప్రతీ ఒక్కరినీ అభ్యర్థిస్తున్నారు. ఈసారి మీరు వేసే ఓటు... నియోజకవర్గ సమగ్రాభివృద్ధికి గొప్ప మలుపు అంటూ తన ప్రచారంలో చెప్తున్నారు. ఎన్నికల్లో గెలిచి డబ్బులు సంపాదించుకోవాలని చూసే నాయకులను నమ్మవద్దని, ఎవరు ఎలాంటి వారో ప్రజలు చూస్తున్నారన్నారు. తాను చెప్పిన విధంగా చేసి చూపించే వాడినని అన్నారు. నియోజకవర్గంలోని పాల్వంచ మండలంలో ఉన్న తోగ్గూడెం, తోగ్గూడెం తండా, జగన్నాథపురం, కేశవాపురం, సీతారాంపురం, బసవారకం కాలనీ, భిక్కుతండా, సోమ్లాతండా, లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి చర్చి, శేషగిరినగర్, కారుకొండ, సాయినగర్, కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 1, 2, 15, 23, 24, 25, 26 వార్డుల్లో విస్తృతంగా పర్యటించి ఓటర్లను కలుసుకున్నారు. నేనేంటో మీకు తెలుసు... నా వ్యక్తిత్వం ఏంటో మీకు తెలుసు... ఎన్నికల్లో గెలిచి ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతోనే తాను వచ్చానని, నీతి, నిజాయితీ ఉండే నాయకుడిని ఎన్నుకునే బాధ్యత మీపైనే ఉందన్నారు. ఇన్ని రోజులు నేను ఎక్కడున్నానో ప్రజలకు బాగా తెలుసునని, అవినీతి పరులను తరిమికొట్టాలనే ఆలోచనతోనే మరలా గర్జించే సింహంలా మీ ముందు నిలబడ్డానని, ఈసారి నాకు అవకాశం ఇచ్చి మీ ఓట్లతో ఆశీర్వదించి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# మహనీయుల త్యాగనిరతిని మనందరం పాటించి ప్రభుత్వ ఉద్యోగులుగా సేవలందించాలి

**- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 26 – ప్రభాతవార్త:



మహనీయుల త్యాగనిరతిని మనంతరం పాటించి ప్రభుత్వ ఉద్యోగులుగా సమాజానికి సేవలందించాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల అన్నారు. భారత రాజ్యాంగ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఆదివారం ఐడీవోసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె పాల్గొని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి, రాజ్యాంగ పీఠికకు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... త్యాగధనులు మన హక్కులను, అవసరాలను ఆనాడే గుర్తించి స్వేచ్ఛగా జీవించడానికి రాజ్యాంగంలో పొందుపర్చారని చెప్పారు. సుదీర్ఘకాలం పరాయి పాలనలో ఉన్న మన భారతావని, ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా మన దేశానికి స్వాతంత్ర్యం లభించిన తదుపరి మనల్ని మనం పరిపాలించుకోవడానికి రాజ్యాంగం అవసరమైనందున డ్రాఫ్టు కమిటీ చైర్మన్‌గా అంబేద్కర్ అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లాంటి మహనీయులు 2 సంవత్సరాల 18 నెలల 11 రోజులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించారని చెప్పారు. 1949 నవంబర్ 26న తేదీన రాజ్యాంగాన్ని ఆమోదించినందుకు ఈరోజున రాజ్యాంగ పరిషత్ రోజుగా జరుపుకుంటున్నామని అన్నారు. అనంతరం కలెక్టర్ ప్రియాంక ఆల భారతరాజ్యాంగ పీఠిక పరిరక్షణకు విశ్వాసం, కంకణబద్ధులై ఉంటామని సత్యనిష్ట పూర్వకంగా ప్రమాణం చేస్తున్నామని అందరి చేత ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మధుసూధన్ రాజు, డీఆర్వో రవీంద్రనాథ్, జెడ్పీ సీఈవో విద్యాలత, డీసీవో వెంకటేశ్వర్లు, ఆర్అండ్‌బీ ఈఈ భీమ్లా, ఇరిగేషన్ ఈఈ అర్జున్, డీపీవో రమాకాంత్, ఇంటర్మీడియట్ నోడల్ అధికారి సులోచనారాణి, ఉపాధికల్పనాధికారి విజేత, డీఎస్‌వో రుక్మిణి, బీసీ సంక్షేమ అధికారి ఇందిర, ఎస్సీ అభివృద్ధి అధికారి అనసూర్య తదితరులు పాల్గొన్నారు.

# మార్పు కావాలంటే.. కాంగ్రెస్ రావాలి

**-అడుగడుగునా పొదెంకు బ్రహ్మరథం**
**-హోరెత్తిన కాంగ్రెస్ ప్రచార జోరు**
**-వెయ్యి బైకులతో భారీ ర్యాలీ**
**-ర్యాలీలో సుమారు మూడువేల మంది పాల్గొన్నారు**

చర్ల ప్రభాతవార్త:



మార్పు కావాలంటే కాంగ్రెస్ రావాలి అన్న నినాధాన్ని ఎత్తుకొని ఎన్నికల్లోకి దిగిన కాంగ్రెస్ భద్రాచలం నియోజకవర్గంలో దూసుకుపోతుంది. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ గ్రామ గ్రామాన సాగిన ప్రచారం చేసారు. ప్రచారానికి రెండురోజుల గడువు మాత్రమే ఉన్న తరుణంలో ఆదివారం పొదెం వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ చర్ల మండలంలో భారీ ర్యాలీ నిర్వహించారు. సుమారు వెయ్యి బైకులు ఆటోలు మ్యాజిక్‌తో రాళ్లగూడెం నుండి ప్రారంభం అయిన ర్యాలీ మధ్యాహ్నానికి చర్ల మండల కేంద్రంలోకి ప్రవేశించింది. భోజన అనంతరం మండలంలో ప్రధాన వీధులతో పాఉట మారుమూల గ్రామాలను చుట్టుముట్టేసారు. ర్యాలీ అగ్ర భాగాన ఎంఎల్‌ఏ అభ్యర్థి పొదెం వీరయ్య ప్రజలకు అభివాదం చేస్తూ ముందకు సాగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రానుంది అని, ప్రభుత్వం వచ్చిన నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఆరు గ్యారెంటీ పథకాలను వందరోజుల్లో అమలు చేస్తామని అన్నారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు నల్లపు దుర్గా ప్రసాద్, చీమలమర్రి మురళీ, జెడ్పిటీసీ ఇర్పా శాంత, బండారు రామకృష్ణ, జవ్వాది రవికుమార్, రామకృష్ణ, పరుచూరి రవికుమార్, అవుల విజయ భాస్కర్ రెడ్డి, మేడిచర్ల కుమార్, ఇర్రంకి బాబ్జి, గాలిగోపి, కోటి రత్నాజీ, తడికల లాలయ్య, బసవయ్య, అల్లి సాగర్, యడారి గణపతి, చీమకుర్తి భద్రం, ఎంపీటీసీ మడకం పద్మ, తాటి రామకృష్ణ, గుండేపూడి సతీష్, పెద్దిరెడ్డి దోమల రవికాంత్, శిరిపురపు శివ, యలకం నరేందర్, ఇందల బుచ్చిబాబు, సిపిఐ నాయకులు కల్లూరి అడ్డగర్ల, తాతాజీ నూపా పొతయ్య, పాల్వంచ రామారావు, టీడీపీ నాయకులు నల్లూరి మురళీ, సత్తిబాబు, ఆయా గ్రామాలకు చెంది కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ విజయవంతానికి కృషి చేసారు.

## రషిదున్నిసా బేగం మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన పువ్వాడ

ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రభుత్వ డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షుడు హకీమ్ తల్లి రసిదున్నిసా బేగం(90) మృతి పట్ల రవాణా శాఖ మంత్రి, ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. ఖమ్మం నగరం మోమినాన్ బజార్‌లోని ఆమె స్వగృహంలో ఉంచిన భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని అల్లాను ప్రార్థించారు. అనంతరం హకీమ్‌ను ఓదార్చారు. వారు కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## పర్ణశాలను సందర్శించిన కేంద్ర ఎన్నికల పరిశీలకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :





కేంద్ర ఎన్నికల పరిశీలకులు అజయ్‌లాల్ సొంది సందీప్తలాల్ బృందం ఆదివారం దుమ్ముగూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పక్కనే ఉన్న పంచవటి కుటీరాన్ని తిలకించారు. సీతవాగు వద్ద సీతమ్మవారి నారచీరల ప్రదేశాన్ని సందర్శించి పర్ణశాల ప్రాశస్త్యాన్ని పర్ణశాల దేవాలయ అధికారులను అడిగి తెలుసు కున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.




# సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్‌ను సంప్రదించాలి

**-పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 26 ః



ఈ నెల 30న జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పినపాక నియోజకవర్గంలోని ఉద్యోగులు తమ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల జారీలో ఏమైనా సందేహాలు ఉన్నట్లయితే సహాయం కోసం పినపాక ఆర్వో కార్యాలయం మణుగూరులో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ సంప్రదించాలని పినపాక ఆర్వో, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు తహసీల్దార్ కార్యాలయంలో ఏలాంటి సందేహాలు ఉన్న సహాయం కోసం హెల్ప్ డెస్క్ సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు హెల్ప్ డెస్క్ ఇంచార్జి డి.ప్రదీప్, ఏఎస్వో బూర్గంపాడును 9603974452ను సంప్రదించాలని తెలిపారు.

# బీఆర్ఎస్ అంటేనే అభివృద్ధి..

**ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి**
**కాంగ్రెస్‌ను నమ్మి మోసపోవద్దు**
**పినపాక బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు**

కరకగూడెం,ప్రభాతవార్తః



ఎన్నికల ప్రచారంలో బాగంగా పినపాక నియోజకవర్గం బీఆర్ఎస్‌పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు కరకగూడెం మండలంలో వెంకటాపురం,దేవరనాగారం,పాపాయిగూడెం,సీతారాంపురం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు.అడుగడుగున మహిళలు బీఆర్ఎస్ కార్య కర్తలు ఆయనకు పూలు చల్లుతూ డప్పుచప్పుళ్లతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ..ఇప్పటికే పినపాక నియోజక వర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేశానని ఇంకా చేయాల్సింది చాలా ఉందని అన్నారు. మరోసారి అవకాశం కల్పిస్తే నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశం కల్పించడంతో పాటు ప్రతి కుటుంబానికి ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తానన్నారు.60ఏళ్లుగా రాజ్యమేలిన కాంగ్రెస్,ఇతర ప్రభుత్వాలు రాష్టానికి చేసిందేమీలేదన్నారు.ఎన్నికలకు ముందు ప్రజలు గుర్తొచ్చే నాయకులుకు ఓటు వేస్తారా.కష్టకాలంలో ప్రజల్లో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించే వారికి ఓటు వేస్తారా అని అన్నారు.అభివృద్ధే మంత్రం బీఆర్ఎస్ గెలుపే నా లక్ష్యమని అన్నారు.ఈ నెల 30వ తేదీన జరిగే సాధారణ ఎన్నికల్లో కార్తుకు ఓటువేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు..




# ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

## తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర జేఏసీ చైర్మన్ నల్లా రాధాకృష్ణ




**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 26 :** ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సాధ్యం అని తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర చైర్మన్ నల్లా రాధాకృష్ణ అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మునుపెన్నడూ లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మణుగూరు, పినపాక మండలాల్లో ఏర్పాటు చేసిన బీటీపీఎస్ వలన భూములు కోల్పోయిన సుమారు 364 మందికి ఉద్యోగం అవకాశం కల్పించారని అన్నారు. పినపాక బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రత్యేక చొరవతో మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పూర్తి స్థాయిలో వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసి ఏజెన్సీ ప్రాంతం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని అన్నారు. మణుగూరు పట్టణాన్ని సుందరీకరణ చేయడంలో కీలక పాత్ర పోషించారన్నారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ పినపాక నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఈ ప్రాంత ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర నాయకులు డాక్టర్ పప్పుల సుధాకర్, వి.శ్రీను, బాబురావు, ప్రణయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవంతమైన రక్తదాన శిబిరం




**అశ్వాపురం, నవంబర్26, ప్రభాతవార్త.** గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్ మరియు హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం గౌతమీనగర్‌లోని భారజల కర్మాగార హాస్పిటల్‌లో నిర్వహించిన 9వ విడత రక్తదాన శిబిరం విజయవంతమయింది. శిబిరాన్ని బారజల కర్మాగార జనరల్ మేనేజర్ ఎస్ జగ్గారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. శిబిరంలో 95మంది దాతల ద్వారా 95యూనిట్ల రక్తం సేకరించారు. గతంలో ఎనిమిది సార్లు నిర్వహించిన శిబిరాలలో 1200యూనిట్ల రక్తం సేకరించారు. ఈ కార్య క్రమంలో డీజీఎంలు జి శ్రీనివాస్ హెచ్‌కె శర్మ డాక్టర్ విజయ్‌కుమార్ ఫౌండేషన్‌సభ్యులు ఎం చైతన్య ఎం ప్రదీప్ కె సోమయ్య ఇ నారాయణరాజు వై అజయ్‌కుమార్ జ్యోతిరెడ్డి ఎ లక్ష్మి రెడ్ క్రాస్ సొసైటీ వైద్యులు జి శ్రీనివాస్ టి మదన్‌మోహన్‌రావు పాల్గొన్నారు.

# పశువుల కాపరిపై తేనెటీగలు దాడి



**అశ్వాపురం, నవంబర్26, ప్రభాతవార్త.** పశువుల కాపరిపై తేనెటీగలు దాడిచేసిన ఘటన ఆదివారం మండలపరిధిలోని మల్లెలమడుగులో చోటు చేసుకుంది. స్థానికులు కుటుంబసభ్యులు తెలిపిన వివరాలప్రకారం సర్గం సోమయ్య మల్లెలమడుగు సమీపంలోని రాళ్ళవాగు వద్ద తన పాడిగేదెను మేపుతుండగా వాగులోని చెట్లపైనుండి లేచిన తేనెటీగలు ఒక్కసారిగా సోమయ్యపై దాడి చేసి కుట్టడంతో మొఖం శరీరం వాచి పోయింది. స్థానికులు 108కు ఫోన్‌చేసి భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు చికిత్స అందిస్తున్నారు.

# ఘనంగా రాజ్యాంగ దినోత్సవ వేడుకలు



**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్ 26 :** సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలో ఆదివారం సింగరేణి కాలరీస్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి అసోసియేషన్ నాయకులు పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఉపాధ్యక్షులు శనగరపు కుమారస్వామి, డాక్టర్ ఇన్నయ్య, ఈదునూరి రాజేష్, ఎండీ అమీనుద్దీన్, ఎస్.నాగరాజు, పి.శ్రీనివాస్, సమ్మయ్య, ప్రమోద్, రాజేష్, నవీన్, రాజశేఖర్, రజనీకాంత్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటువేయాలంటే ఇవి తప్పనిసరి



ఎంపిఓ వెంకటేశ్వరరావు

**పినపాక, నవంబర్ 26, ప్రభాతవార్త** ఓటు వేయడానికి తప్పనిసరిగా ఫోటోతో కూడిన గుర్తింపు పత్రం ఉండాల్సిందేనని ఎంపిఓ వెంకటేశ్వరరావు సూచించారు. ప్రభుత్వం గుర్తించిన వ్యక్తిగత గుర్తింపు కార్డు లేకపోతే ఓటు వేయడానికి ఎన్నికల అధికారులు అనుమతించరన్నారు. ఎన్నికల సిబ్బంది ఇంటింటికి పంపిణీ చేసే స్లిప్పులు కేవలం పోలింగ్ కేంద్రం, ఓటర్ల జాబితాలో క్రమసంఖ్యతో కూడిన సమాచారం కోసం మాత్రమే ఉంటుందని, స్లిప్పులతో పాటు ఖచ్చితంగా ఎన్నికల సంఘం సూచించిన 12 గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి ఉండాలన్నారు. ప్రత్యేక వైకల్యం కలిగిన దివ్యాంగులైతే కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డును చూపించి ఓటు వేయవచ్చన్నారు. మిగతా వారైతే ఖచ్చితంగా ఓటింగ్ స్లిప్పులతో పాటు ఓటర్ ఫొటో గుర్తింపు కార్డు, ఆధార్ కార్డు, ఉపాధి హామీ జాబ్‌కార్డు, ఫొటోతో కూడిన బ్యాంక్ లేదా పోస్టాఫీసు పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్సు, పాన్‌కార్డు, కార్మిక మంత్రి శాఖ జారీచేసే ఆరోగ్య బీమా స్మార్టుకార్డు, ఎన్పీఆర్ కింద ఆర్జీఐ జారీ చేసిన స్మార్టు కార్డు, భారతీయ పాస్‌పోర్టు, ఫొటోతో కూడిన పెన్షన్ డాక్యుమెంట్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జారీ చేసే ఫొటోతో కూడిన గుర్తింపు కార్డు, ఎంపి, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు జారీ చేసే అధికారిక గుర్తింపు కార్డు, దివ్యాంగులకు దివ్యాంగులకు జారీ చేసే సర్టిఫికెట్ వీటిలో ఏదో ఒకటి ఖచ్చితంగా ఓటుహక్కు వేయడానికి వెళ్లినప్పుడు తీసుకుని వెళ్లాలన్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి మహోత్సవం

## భక్తులతో కిటకిటలాడిన శివాలయాలు

**పినపాక, నవంబర్ 26, ప్రభాతవార్త** కార్తీక పౌర్ణమి సందర్భంగా మండల వ్యాప్తంగా ఆదివారం శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కార్తీక పౌర్ణమి సాయంత్రం గోదావరి నది స్నానాలు ఆచరించి కాకతీయులు కాలంలో నిర్మించిన చింతల బయ్యారం గ్రామంలో కొలువై ఉన్న శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో, అదేవిధంగా సీతంపేట గ్రామంలో కొలువై ఉన్న శ్రీరాజరాజేశ్వరి స్వామి ఆలయంలో మహిళా భక్తులు, అయ్యప్ప స్వాములు, శివమాలలు ధరించిన స్వాములు అత్యంత భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు ఇబ్బందులకు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు.



# ఓటర్ స్లిప్ అందలేదా ఆందోళన వద్దు

## తహసీల్దార్ వీరభద్రప్రసాద్

**పినపాక, నవంబర్ 26, ప్రభాతవార్త** పోలింగ్ మరో మూడు రోజులే ఉండడంతో ఓటర్ స్లిప్ అందని వారు ఆందోళన చెందే అవసరం లేదని మండల తహసీల్దార్ వీరభద్ర ప్రసాద్ తెలియజేశారు. ఓటర్ స్లిప్‌లను హెచ్‌టిటిపిఎస్: //ఎలక్ట్రోరల్‌సెర్చ్. ఇసిఐ. జిఓవి.ఇన్‌లో నేరుగా ఓటర్ స్లిప్ పొందే అవకాశాన్ని ఈసి కల్పించిందన్నారు. ఓటు వేయడానికి వెళ్లేప్పుడు ఆ స్లిప్పులతో పాటు ఆధార్, ఓటర్ ఐడి, తగిన గుర్తింపు కార్డు తీసుకెళ్లి ఓటుహక్కును వినియోగించుకోవచ్చని ఆయన తెలిపారు. ఓటర్ హెల్ప్‌లైన్ యాప్‌తో డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. బిఎల్‌ఓలు, అంగన్‌వాడీలు, సెక్రటరీలు ఇప్పటికే ఓటర్ స్లిప్పులు ఇంటింటికి తిరిగి అందజేసినట్టుగా ఆయన తెలిపారు.



# తేనెటీగల పెంపకంపై ఎస్.ఆర్ యూనివర్సిటీ విద్యార్థులచే ప్రదర్శన

***ఎల్కతుర్తి నవంబర్ 26 ప్రభాతవార్త:*** ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామీణ వ్యవసాయ కృషి కార్యక్రమంలో భాగంగా అగ్.వి.పి.డ.బ్లు ఎస్.ఆర్ యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థులు వి.లయ, బి.సుస్మిత, ఆ.అమృత శర్వాని, డి.కీర్తి, డి.పూజిత, జిమనీషా పాల్గొన్నారు. దామెర గ్రామ ప్రజలకు తేనెటీగల పెంపకం, సంబందించిన పెట్టుబడి, రాబడి, కలిగే లాభాలను గ్రామ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అధ్యాపకులు సిహెచ్. సుచిత్ కుమార్, డా.రాథోడ్ లాల్ సింగ్, మాట్లాడుతూ తేనెటీగల పెంపకం అనేది తక్కువ పెట్టుబడి ఎక్కువ రాబడితో కూడిన వ్యవసాయ అనుబంధ వ్యవస్థ అని, దీని వల్ల తేనె మాత్రమే కాదు, అనేక తేనెటీగ సంబంధిత పదార్థాలు రాబట్టు కోవచ్చని తేనెటీగలు చేసే పరపరాగ సంపర్కము ద్వారా పంట ఉత్పత్తి కూడా పెంచుకోవచ్చని గ్రామ రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చాలా మంది రైతులు, గ్రామ సర్పంచ్ శ్రీ రవీందర్ రెడ్డి పాలక వర్గం పాల్గొని, విద్యార్థుల ప్రదర్శనను ప్రశంసించారు.

# అందరూ ఓటింగ్‌లో పాల్గొనాలి

**ఎడ్యుకేషన్ కేయూ, నవంబరు 26 ప్రభాతవార్త :** ఓటు మన హక్కు.. ఓటు వేయాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిది కాబట్టి ఈనెల30న జరిగే శాసనసభ ఎన్నికలలో ఓటర్లందరూ పాల్గొనాలని ప్రజా వేదిక రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు విజ్ఞప్తిచేశారు.

యూని వర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో విద్యార్థులతో కలిసి అందరూ ఓటు వేయాలనే అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ అర్బన్ ప్రాంతంలో ఓటింగ్ 50నుంచి 60శాతం మధ్యనే జరుగుతుందని, విద్యావంతులు ఉన్న ప్రాంతాలలో కూడా ఓటింగ్ జరగకపోవడం ప్రజాస్వామ్యా నికి మంచిది కాదని, అందరూ ఓటింగ్‌లో పాల్గొనాలని, ప్రలోభాలకు లొంగకుండా ఓటువేసి ప్రజా స్వామ్య వ్యవస్థను బలోపేతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మొదటి సారి ఓటుహక్కు పొందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐక్యతను చాటుకునేందుకే వనభోజనాలు





**-ఆహ్లాదంగా మున్నూరుకాపు వనభోజనాలు**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
ఐక్యతను చాటుకునేందుకు వనభోజనాలు ఎంతో దోహదపడుతాయని మున్నూరుకాపు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఇల్లెందులో మున్నూరుకాపు వనసమారాధన కార్యక్రమాన్ని మండలంలోని బొజ్జాయిగూడెం ఎస్ఎస్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా విచ్చేసిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో మున్నూరుకాపులు ఎంతో ఐక్యతతో ముందుకు సాగుతున్నారని అన్నారు. మున్నూరుకాపు కులస్తులందరూ ఎంతో మేథావులని రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కాపుకులస్తుందరికి తాను తోడుగా ఉంటానని ఎటువంటి సమస్యలొచ్చినా ముందుండి పరిష్కరించేందుకు సహకరిస్తానన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం కోకాపేటలో కాపుభవనం కోసం ఐదెకరాల స్థలాన్ని కేటాయించడంతో పాటు రూ.ఐదు కోట్లను సైతం ఇచ్చిందని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వంను భారాస ఏర్పాటు చేస్తుందని ప్రభుత్వంతో చర్చించి మున్నూరుకాపు కార్పోరేషన్‌ను సైతం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించగా ఆటవిడుపుగా మహిళలకు, చిన్నారులకు ఏర్పాటు చేసిన ఆటల పోటీల్లో అందరూ చురుగ్గా పాల్గొని సంతోషంగా గడిపారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు ముఖ్యఅతిథిని శాలువాలు, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ దిండిగాల రాజేందర్‌లతో పాటు కులస్తులు పాల్గొన్నారు.

# అయ్యప్పలకు అన్నదానం ఆనందదాయకం



*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*
41రోజుల పాటు ఎంతో కఠోర దీక్షలు చేపట్టే అయ్యప్ప మాలధారులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని హరిహరక్షేత్రం ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ లోథ్ కృష్ణ అన్నారు. ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఆదివారంతో ఆరో రోజుకు చేరుకున్న సందర్భంగా ఆయన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ మాట్లాడారు. అయ్యప్పలకు అన్నదానంను ఏర్పాటు చేయడం పూర్వజన్మ సకృతంగా భావిస్తున్నానని అన్నారు. 41రోజుల పాటు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని ఈ అన్నదాన కార్యక్రమానికి దాతలు ఇప్పుడిప్పుడే ముందుకొస్తున్నారని తెలిపారు. అయ్యప్పల కోసం ఆలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి సహకరించాలని వస్తు, ధన రూపేనా సహకరించి అయ్యప్పస్వామి వారి ఆశీస్సులను పొందాలని తెలిపారు. ఆలయ ఛైర్మన్‌గా నియామకమైన తర్వాత మొదటి సారిగా ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అందుకు గురుస్వాములైన మేకల నాగేశ్వర్‌రావు, తిరుపతిరావు, కోటగిరి రాజు, రవి, ఉదయ్, చారీస్వామి, ఎన్.రాజు, బి.కోటి ఎంతో సహకరిస్తున్నారని తెలిపారు. మరో 35రోజులు అన్నదానం కొనసాగుతుందని ప్రతి రోజు 500మంది స్వాములు ఈ అన్నదాన కార్యక్రమానికి హాజరవుతున్నారని తెలిపారు.

# కార్తీక పౌర్ణమికి ముస్తాబైన ఆలయాలు





*నేరేడుచర్లటౌన్ ప్రభాతవార్త*
ఈనెల 27న జరుపుకోనున్న కార్తీక పౌర్ణమికి నేరేడుచర్ల పట్టణం, మండలంలోని ఆలయాలను ఆలయ కమిటీలు ముస్తాబు చేశారు. నేరేడు చర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయం, మండలంలోని బూర్గులతండా గ్రామపంచాయితీ పరిధిలోని సోమప్ప దేవాలయంలో కార్తీక పౌర్ణమికి వచ్చే భక్తుల కోసం కావలసి న ఏర్పాట్లను పూర్తి చేశారు. భక్తులు పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు నిర్వహించుకో వడానికి, కార్తీ క దీపాలు వెలిగించడానికి అత్యధిక సంఖ్యలో వచ్చే మహిళ భక్తులకు కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ చేశారు. ఆలయ ఆవరణలో కార్తీకదీపాలు వెలిగించేందుకు సులువుగా ఉండేవిధంగా బెంచీలనుఏర్పాటు చేశారు. ఆలయాలకు మండల, పట్టణం నుండే కాకుండా పరిసర మండలాల నుండి భక్తులు సం దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొనను న్నందున కావలసిన ఏర్పాట్లను తీర్థ ప్రసాదాలను అందించడానికి సర్వం సిద్ధం చేశారు. సోమప్ప దేవాలయం సమీపంలో మూసీనదిలో భక్తులు పుణ్య స్నానాలుచేసి ఆలయాన్ని సందర్శించే విధంగా కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ ఛైర్మన్ రాచకొండ శ్రీనివాసరావు పర్యవేక్షించారు. నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వరాలయంలో ఆలయ కమిటీ ఛైర్మన్ రాచకొండ

## తుంగతుర్తిలో ఇంటింటి ప్రచారం

*తుంగతుర్తి, నవంబర్ 26 ప్రభాతవార్త:*
తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారంలో భాగంగా జిల్లా నాయకులు తిరుమల ప్రగడ అనురాధ కిషన్‌రావు ఆధ్వర్యంలో మెయిన్‌రోడ్డుపై ఇంటింటి ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచారంలో ఉత్తరాఖండ్ ఏఐసిసి మెంబర్ శివాని ఓటర్లను కాంగ్రెస్ గుర్తుకు ఓటేయ్యాలని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ప్రతి ఓటరును తలుపు తట్టి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మెనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలు వివరిస్తూ ప్రభుత్వం ఏర్పడగానే అమలు చేస్తామని చెప్పారు. అదేవిధంగా తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు గిఫ్ట్ ఇవాలని కోరారు.




## రిటైర్డ్ హెడ్ మాస్టర్ హనుమంతరావు మృతి

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 26 ప్రభాతవార్త*




హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన రిటైర్డ్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్ వంగవీటి హనుమంతరావు (79) ఆకస్మికంగా ఆదివారం మృతి చెందారు. హనుమంతరా వు హుజూర్‌నగర్ ఆర్యవైశ్య సంఘానికి అనుబంధంగా ఉన్న ఆవోపా అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. ప్రతి సంవత్సరం పేద ఆర్యవైశ్య విద్యార్థులకు, మహిళలకు అనేక రకాలుగా సహాయ సహకారాలు అందించడంలో ఆయన ఎప్పుడు ముందున్నారు. హనుమంతరావు మృతివల్ల పట్టణఆర్యవైశ్య సంఘం, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లసంఘం వారు సంతాపం వ్యక్తం చేశారు.

## సిపిఐ మండల కన్వీనర్‌గా కందుల




*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త*
హుజూర్‌నగర్ సిపిఐ పార్టీ మండల కన్వీనర్‌గా కందుల వెంకటేశ్వర్లును ఎన్నుకున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారంహుజూర్‌నగర్‌లోని సిపిఐ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బెజవాడ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలం లోని అమరవరం గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు సిపిఐ సహాయ కార్యదర్శిగాఉంటూ పార్టీకి ఆయన చేసిన సేవలను గుర్తించి మండల కన్వీనర్‌గా ఎన్ను కున్నట్లు తెలిపారు. సిపిఐ పార్టీ క్రమశిక్షణకు, విలువలకు కట్టుబడి ఉంటుందన్నారు. వ్యక్తులకు ప్రాధాన్యత ఉండదని, పార్టీ సిద్ధాంతానికి కట్టుబడటమే ముఖ్య మని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, జిల్లా కార్యవర్గసభ్యులు కంబాల శ్రీనివాస్, సిపిఐ పట్టణ కార్యదర్శిగుండు వెంకటేశ్వర్లు, గుజ్జు ల శంభిరెడ్డి, జక్కుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పవిత్రోత్సవాలు



*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 26 ప్రభాతవార్త*
మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఆదివారం మూడవరోజు పవిత్రోత్స వాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి నిత్యారాధన, చతుస్థానార్చన, మూలమంత్రహోమం, నిత్యపూర్ణాహుతి, మూల మూర్తులకు పంచవింశతి కలశస్థాపన, తిరుమంజనం చతుసా ర్చన, నిత్యహోమం, తీర్థప్రసాదగోష్ఠిలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎంపి లక్ష్మణరావు, ఛైర్మన్ గుండు సైదులు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, మనోహరాచార్యులు, స్థానాచార్యులు ముడుంబై శ్రీనివాసాచార్యులు, పవన్‌కుమారాచార్యులు, లక్ష్మీనర్సింహాచార్యులు, వినోద్‌కుమారాచార్యులు, గోవిందరెడ్డి, కిరణ్‌గౌడ్, రమేష్, ఉపేందర్, భక్తులు, తదితరులుపాల్గొన్నారు.

# మంచుగడ్డను మరిపిస్తున్న డబ్బు పంపిణీ వ్యవహారం

### నాయకులకు ఎదురవుతున్న విమర్శలు

## ప్రచారాలలో స్వల్ప వివాదాలు

*దమ్మపేట రూరల్, ప్రభాతవార్త :*



ఎన్నికల వేళ నాయకులు ఓట్లకోసం పాట్లు పడుతుంటే చోటాబోటా నాయకులు మాత్రం నాఎంత మిగులుతుంది...? ఇంకెంత వస్తుందనే ఆలోచనలో ఉన్నట్లు తాజా రాజకీయ సమీకరణలు దర్శమిస్తున్నాయి. మండలంలోని ప్రధాన పార్టీ నాయకులలో ఈ విధమైన అసహనానికి గురైన వారు పాత్రికేయుల ఎదుట తమగోడును విలపించారు. అసలు రావాల్సిన వారి నుండి కెజి మంచుగడ్డ వస్తే అందరి చేతులు మారి చివరికి వచ్చేవారికి, అసలు అందాల్సిన వారికి అందేసరికి 100 గ్రాములంత కూడా లేక పోవడంతో అందిపుచ్చుకున్న కొందరు నిరుత్సా మానికి గురవుతున్నారు. వెరసి దీని ప్రభావం ఎవరైతే నాయకుడు ఇక్కడ ఎంఎల్ఏ కావాలనుకుంటున్నారో వారికి చేదు అనుభవం మిగిల్చేందుకు ఈ అంశాలే గ్రామాల్లో చర్చనీయాంశాలయ్యాయి. పోలింగ్ తేదీ సమీపిస్తుండటంతో ఎవరి పార్టీ నాయకులు వారి కార్యకర్తలను సముదాయించి పల్లెల్లో నగదు పంపిణీకి సిద్ధం చేస్తున్న క్రమంలో వాటాల విషయంలో తేడాలు బయటపడి చివరికి ఓటరుకు చేరేసరికి సరైన మోతాదుల్లో అందడంలేదని ఓటర్లు గల్లుమంటున్నారు. అంతేగాక ఇప్పటివరకు జరిగిన, జరగాల్సిన పార్టీ మీటింగ్‌ల పనుల్లోగానీ ఇతరత్రా ఖర్చుల్లో గానీ లెక్కకు మించి ఖర్చులు చేస్తున్నారని, అట్టివిషయంలో కొందరికి ఆఫ్ ద రికార్డు ప్రకారం అందించే నజరానాలలో యువనాయకత్వాలు కాజేసిన సంగతి విషయమై చర్చలు జరుగుతున్నాయి. ఎందుకంటే తీసుకున్నవాడు పెదవి విప్పి ప్రశ్నించే అంత లీగల్ వ్యవహారం కాదు కాబట్టి లెక్కా పత్రం ఉండదు. ఈ విషయంలో దొరికిన కాడికి దోచుకోవడం తప్ప చేసేదేమిలేని పరిస్థితి. దీని వలన నష్టపోతున్నామనే నాయకులు కాస్తంత మేల్కొంటే తాము ఖర్చులు పెట్టే ఖర్చులకు సరైన న్యాయం జరిగే అవకాశం ఉంటుందని నాయకులపైన సంబందిత పార్టీలపైన అభిమానంతో ఉన్న కొందరు బాహాటంగా చర్చించుకుంటున్నారు. ఒక ప్రధాన పార్టీలోని కొందరైతే ప్రచారం మధ్యలోనే తమ నిస్సాహాయతలను చూపుతూ ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా, నామ మాత్రంగా ప్రచారంలో పాల్గొంటున్నట్లు వారి వ్యవహార శైలి ప్రజలకు తారసపడుతుందని చెప్పవచ్చు.

**నాయకులకు ఎదురవుతున్న విమర్శలు**

అధికార పార్టీకి చెందిన బిఆర్ఎస్ అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు ప్రచార వాహనాన్ని మండలంలోని పాతలచ్చాపురం కాలనీ వాసులు అడ్డుకునే యత్నం చేశారు. కళ్యాణలక్ష్మీ పథకం ఎందుకు వర్తించలేదని, తనకు రాకుండా వేరే ప్రాంతానికి చెందిన వారికి రావడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ ఎంఎల్ఏని ప్రశ్నించాలని ప్రయత్నించిన మహిళలను ప్రచార వాహనం వెంబడి ఉన్న కొందరు యువకులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. అదే సమయంలో అత్యుత్సాహంతో ఒక యువకుడు తాడుబాంబు పేల్చడంతో దగ్గరలో ఉన్న చిన్న బాలుడి కాలుకు స్వల్ప గాయాలయ్యాయి. దీంతో పోలీస్‌లకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకున్న ఎసై రవికుమార్ ఆందోళన చేసే మహిళలకు సర్దిచెప్పారు. ఏదైనా చెప్పాలనుకుంటే కంప్లైంట్ ద్వారా పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని అన్నారు.

**ఎంఎల్ఏ అసంతృప్తి :..**

గత రెండురోజుల క్రితం అశ్వారావుపేట మండలంలో పేరాయిగూడెంలో వివాదం, అంతకుముందు రెండురోజుల క్రితం కోయరంగాపురంలో నిరసన వెల్లువ రావడం, ఒక కార్యకర్త ప్రచార వాహనంపైనే గుండెపోటుతో మరణించడం వంటి వరుస ఘటనలతో ప్రచారాలంటేనే ఎంఎల్ఏ అసంతృప్తి గా ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చలు కొనసాగుతున్నాయి. దీంతో ప్రచారాలు కలిసి వచ్చేలా లేవని నిరాశ చెందుతున్నట్లు సమాచారం. అశ్వారావుపేట నియోజక వర్గంలో ఇప్పటివరకు రెండవసారి ఎంఎల్ఏ గా గెలిచిన దాఖలాలు లేవనే అంశాలు నిజమవుతాయేమోనని కార్యకర్తల్లో అలజడి, ఆందోళన రేకెత్తిస్తున్నాయి.

# కెటిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడమే కెసిఆర్ ధ్యాస

*మర్రిగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త*

సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పథకాలు అమలను సమర్ధవంతంగా అమలు చేయకుండా కెసిఆర్ ప్రభుత్వం స్వాహా చేసిందని, కెటిఆర్‌ను ముఖ్యమంత్రిని చేయడమే సీఎం కెసిఆర్ ధ్యాస అని ఇటీవలే బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరిన సీనియర్ నాయకులు, అజిలాపురం మాజీ సర్పంచ్ నేనావత్ లాలూనాయక్ విమర్శించారు. ఆదివారం ఇంటింటి ప్రచారంలో భాగంగా గ్రామంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లలో అమలు చేయని పకాలను ప్రస్తుతం హడావిడి ఇచేస్తూ మరోసారి మరోసారి అధికారంలోకి రావడానికి ప్రజలను మభ్యపెడుతున్నాడని ఆరో పించారు. అనంతరం గ్రామశాఖ అధ్యక్షుడు రామిని వెంకటరెడ్డి మాట్లా డుతూ యాసంగి వరి ధాన్యంలో రైతులకు పూర్తి నష్టం కలిగించిన అధికారులపై మండల కేంద్రంలో ధర్నాలు చేసినప్పటికీ అధికార పార్టీ ప్రజాప్రతినిధులు అయిన ఎంపిపి, జడ్పీటీసీ, స్థానిక మండల టిఆర్ఎస్ నాయకులు మద్దతు ఇవ్వదు లేదు సరి కదా ఏ ముఖం పెట్టుకుని రైతుల ఓట్లు అడగడానికి వస్తున్నారని ఆయన విమర్శించారు. మునుగోడులో



ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కలకొండ రాజు, వార్డు సభ్యులు రామిని కృష్ణారెడ్డి, వద్యా కోటేష్, వసంత, లక్ష్మణ్, విజయేందం రెడ్డి, మహేష్, పద్మ, శ్రీకాంత్, మహేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

### ఓటేశాకా ఏడు సెకన్లే.. ఆ తర్వాత కనిపించదు !

*చిట్యాల రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త:*

ఇంతకు ముందు వరకు పాత పద్దతిలోనైతే బ్యాలెట్ పేపరులో మనం ఎవరికి ఓటు వేశామో చక్కగా ముద్ర కనిపించేది. ఈవీఎం (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్)లు వచ్చాక బటన్ నొక్కగానే బీప్ మని శబ్దం వచ్చి ఓటు నమోదవుతుంది. ఎవరికి వేశామో చూసుకుందామంటే అదే యంత్రం మీద మళ్ళీ కనిపించదు. వెంటనే పక్కనే ఉండే వీవీప్యాట్ (ఓటర్ వెరిఫియబుల్ పేపర్ ఆడిట్ ట్రయల్) మెషిన్ మీద చిన్న స్క్రీన్‌లో చూసి మనం వేసిన గుర్తుకే ఓటు పడిందో లేదో నిర్ధారించుకోవచ్చు. కానీ అది చూసుకునేందుకు అవకాశమున్నా... నిర్దిష్ట సమయం ఉంటుంది. ఏడు సెకన్ల వరకు మాత్రమే వీవీ ప్యాట్‌లో అది కనిపిస్తుంది. వీవీ ప్యాట్ స్క్రీన్‌పై కనిపించిన వివరాలే..ఆ వెంటనే వీవీ ప్యాట్ నుంచి చిన్న కాగితంపై ప్రింట్ అయి, అదే యంత్రంలో అడుగుభాగాన ఉన్న ఖాళీ దానికదే బాక్సులో పడిపోతుంది.

## ఈవీఎంలు వచ్చాక... చెల్లని ఓట్లు లేవు

*చిట్యాల రూరల్, నవంబర్ 26, ప్రభాతవార్త:*



ఓటింగ్ విధానంలో ఈవీఎంలు ప్రవేశపెట్టినప్పటి నుండి చెల్లని ఓట్లు లేకుండా పోయాయి. అభ్యర్థి గుర్తు పక్కనున్న బటన్‌పై ఓటరు నొక్కాలి. అభ్యర్థులు నచ్చకపోతే ఈవీఎం చివరలో నున్న నోటాపై నొక్కే అవకాశం కూడా ఉంది. గతంలో బ్యాలెట్ పేపర్లపై స్వస్తిక్ ముద్రణ ఉండేది. ఓటు వేసే సమయంలో అభ్యర్థి గుర్తుపై ముద్ర సరిగ్గా పడకపోవడం, ముద్ర ఇద్దరు అభ్యర్థుల గుర్తులపై పడటం, బ్యాలెట్‌పై ముద్ర అచ్చు మరోచోట పడటం, ముద్ర వేయకుండానే పెట్టెలో బ్యాలెట్ పేపర్ వేయడం వంటి సంఘటనలు చోటు చేసుకునేవి ఇలా జరిగిన వాటిని చెల్లని ఓట్లు కింద జమ చేసేవారు. కానీ ఈవీఎంలు వచ్చిన తర్వాత చెల్లని ఓట్లు అనే పరిస్థితే లేకుండా పోయింది.

# అశ్వారావుపేట వార్త

## వనంలో జనం

### కార్తీక వనసమారాధనకు పోటెత్తిన భక్తులు



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త*

మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారు అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న పురాతన వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం 9వ కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించడంతో వనమంతా జనంతో నిండుకుంది. ఎంతో పవిత్రమైన కార్తీకమాసంలో నిర్వహిస్తున్న అన్నసమారాధన నేపథ్యంలో వనభోజనాలకు భక్తులు పోటెత్తారు. అటవీ ప్రాంతంలో గల శ్రీ వనదుర్గా సహిత వన లింగేశ్వర స్వామి వారి దేవస్థాన ఆవరణలో కార్తీక మాస పర్వదినం పురష్కరించుకొని తెల్లవారుజామునుండి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అశ్వారావుపేటతో చుట్టుపక్కల గ్రామాలైన ఊట్లపల్లి, వినాయకపురం, నారాయణపురం, అనంతారం, గుర్రాలచెర్వు, అచ్యుతాపురంతో పాటు ఇతర మండలాలకు చెందిన భక్తులు, పలు ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావడం జరిగింది. పలువురు మాలధారులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక వన సమారాధనలో పాల్గొన్నారు.

## దమ్మపేటలో కార్తీక పౌర్ణమి శోభ

*దమ్మపేట, నవంబర్ 26 ప్రభాతవార్త:*

మండల కేంద్రం దమ్మపేటలో ఆదివారం కార్తీక పౌర్ణమి శోభ సంతరించుకుంది. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురష్కరించుకొని పట్టణంలోని విజయగణపతి-మర్రిభక్తాంజనేయ స్వామి దేవాలయం, సంతాన వేణుగోపాలస్వామి ఆలయం, శివాలయం, శిరిడిసాయిబాబ దేవాలయంలో తెల్లవారుజామునుండి భక్తులతాకిడి నెలకొంది. తెల్లవారుఝామునుండే మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని దీపారాధనలు చేశారు. దీంతో ఆలయాలు దీపకాంతులతో కార్తీక పౌర్ణమి శోభ సంతరించుకుంది.

## రేపు దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 26 ప్రభాతవార్త:*

మండల కేంద్రం అశ్వారావుపేటలో రేపు అనగా మంగళవారం దివ్యాంగులకు బస్‌పాస్ మేళ నిర్వహించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తెలిపారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ మండల పరిధిలోని అర్హులైన దివ్యాంగులందరికి బస్ ప్రయాణంలో 50శాతం రాయతీతో కూడిన బస్‌పాస్‌లను పంపిణీ చేయడం జరుగుతుందని కావున దివ్యాంగులు సదరం సర్టిఫికెట్ జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటో తీసుకొని అశ్వారావుపేట ఆర్‌టిసి బస్టాండ్‌కు రావాలని సూచించారు.

## కిషోర్‌కి మద్దతుగా భారీ ర్యాలీ

*తుంగతుర్తి, నవంబర్ 26 ప్రభాతవార్త:*

తుంగతుర్తి మండలం గానుగుబండ గ్రామపంచాయతీ సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లు రామచం ద్రారెడ్డి మాట్లాడుతూ గాదరి కిషోర్‌కుమార్ తుంగతుర్తి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి పథంలో ముందుండి నడిపించారన్నారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, గృహలక్ష్మి, తదితర పథకాలతో ప్రతి గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. తుంగతుర్తి మండలం గానుగబండ గ్రామపంచాయతీలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రస్తుతం అన్ని రోడ్లను సిసి రోడ్లు వేయించిన ఘనత కిషోర్‌కే దక్కుతుందని అన్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని సూచించారు.

# సింగరేణి మండలంలో ఎన్నికలకు సర్వం సిద్ధం

**- మండల వ్యాపంగా 61 బూత్‌లు ఏర్పాటు- గేట్ కారేపల్లి బూత్ పరిశీలన -మరుగుదొడ్ల స్వచ్ఛతపై అసహనం**





కారేపల్లి, ప్రభాతవార్త : ఎన్నికలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. డబ్బులు మద్యం వంటి ప్రలోభాలకు ఆశించకుండా నిజాయితీగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సింగరేణి మండల ఎమ్మార్వో వంకాయల సురేష్, ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ అన్నారు. ఈ నెల 30వ తారీఖున జరగనున్న ఎన్నికలకు గ్రామాలలో ఏర్పాటు చేసిన పలు బూత్ లను ఆదివారం పరిశీలించారు. ఇందులో భాగంగా గేట్ కారేపల్లి లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. పాఠశాలను సందర్శించారు. పాఠశాల పరిసర ప్రాంతాలను కలియతిరిగి, మరుగుదొడ్ల స్వచ్ఛతపై అసహనం వ్యక్తం చేస్తూ వీటిని శుభ్రపరచవలసిందిగా గ్రామపంచాయతీ సిబ్బందినీ ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలోని త్రాగు నీరు, టాయిలెట్, విద్యుత్, తదితర సౌకర్యాలు అన్నిటిని తనిఖీ చేశారు. పోలింగ్ కేంద్రానికి వచ్చే ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ వంకాయల సురేష్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 61 బూత్‌లు ఎన్నికలకు సర్వం సిద్ధమయ్యాయని అన్నారు. ఓటు వేయడానికి వచ్చే ప్రజలు ఓటర్ స్లిప్పుతో పాటు ఆధార్, జాబ్ కార్డ్, పాన్ కార్డు ఏదైనా గుర్తింపు కలిగిన కార్డును వెంట తీసుకొని రావాలని సూచించారు. డబ్బులు, మద్యం వంటి ప్రలోభాలకు ఆశించకుండా నిజాయితీగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ విజయ, గ్రామపంచాయతీ సెక్రెటరీ కృష్ణవేణి, గ్రామపంచాయతీ సిబ్బంది కిరణ్, నగేష్, పాషా, వీఆర్ఏ వెంకటి పాల్గొన్నారు.




## ఆలయాల్లో జ్వాలా తోరణం

నడిగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెం శ్రీ కోదండరామస్వామి ఆలయం, షిర్డిసాయిబాబా మందిరం, సిరిపురం, రత్నవరం, వేణుగోపాలపురం శ్రీ కోదండరామస్వామి ఆలయాల్లో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని జ్వాలా తోరణ కార్యక్రమాలు ఆదివారం ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు జ్వాలాతోరణంలో పాల్గొని కన్నుల విందుగా తిలకించారు. దీపాలను వెలిగించారు. కార్తీక మాసంలో కార్తీక పౌర్ణమి అత్యంత ప్రాధాన్యతను సంతరించుకోవడంతో జ్వాలా తోరణ కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో చేపట్టారు. జ్వాలా తోరణం కింది నుండి భక్తులు తిరిగారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు, రాజశేఖరశర్మలు జ్వాలా తోరణ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా చేపట్టిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎంతో మంది భక్తులు ముందుకు వచ్చి స్వామి వారికి నూనెను సమర్పించారు. అభిషేకాల్లో పాల్గొన్నారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్యక్రమాలు ముగిశాయి.

## ఎసిపిగా నడిగూడెం వాసి

నడిగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెంకు చెందిన చావల చంద్రశేఖర్ రాచకొండ కమీషనరేట్‌లో ఎసిపిగా ఆదివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఎస్ఐగా ఉద్యోగంలో చేరి అంచెలంచెలుగా ఉన్నత స్థాయికి ఎదిగారు. పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో ఆయన పనిచేశారు. ఎసిపిగా చంద్రశేఖర్ బాధ్యతలు చేపట్టడం పట్ల జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, జడ్పీటీసి బాణాల కవిత నాగరాజు, మాజీ సర్పంచ్ చిల్లంచర్ల సత్యనారాయణ, పలువురు గ్రామస్తులు హర్షం ప్రకటించారు. ఎసిపి భాధ్యతలు చేపట్టడం పట్ల ఆయనను అభినందించారు.

## మృతురాలు గోల్కొండ ముత్తమ్మకు సిపిఐ ఆధ్వర్యంలో ఘన నివాళి

మద్రిగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త



మండలంలోని శివన్నగూడెం గ్రామానికి చెందిన గోల్కొండ రాధమ్మ మాతృమూర్తి గోల్కొండ ముత్తమ్మ(90) మృతి చెందడంతో ఆదివారం మండల సిపిఐ కార్యవర్గ సభ్యులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. గోల్కొండ రాధమ్మ గత సంవత్సరం క్రితం 50 రోజుల పాటు తన భూమిని కాజేసిన భూబకాసుల నుండి తనకు న్యాయం చేయాలని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించగా ఆమెకు మద్దతుగా సిపిఐ అండగా నిలవడంతో రాధమ్మకు ఉన్నతాధికారులు స్పందించి ఆక్రమణదారుల నుండి భూవిముక్తి కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఏదుళ్ల భిక్షంరెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆకుల రఘుమయ్య, బూడిద సురేష్, ఎరుకల యాదయ్య, ఐతగోని వెంకటయ్య, నిరంజన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బిఆర్ఎస్ ప్రచారం

నడిగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త

కోదాడ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్‌ను



గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు ఆదివారం మండలంలోని చాకిరాల, నారాయణపురం, వేణుగోపాలపురం, కరివిరాల, కాగితరామచంద్రాపురం, నడిగూడెం గ్రామాల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు జరగాలంటే బిఆర్ఎస్‌ను గెలిపించాలని కోరారు. పదేళ్ళ కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేసిందన్నారు. మహిళలు కూడా పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు వీరస్వామి, వెంకటేశ్వర్లు, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## 28న మందకృష్ణ మాదిగ పర్యటన

**...సభాస్థలి పరిశీలించిన నాయకులు**



చండూరు,26నవంబర్,ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మునుగోడు నియోజకవర్గంలోని చండూరు మండల బంగారిగడ్డ గ్రామంలో మాదిగల సమరభేరి నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ విచ్చేయనున్నట్లు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక ఎమ్మార్పిఎస్ , బిజెపి నాయకులతో కలిసి సభాస్థలిని పరిశీలించారు.

## రెండుసార్లు కాలినడకన శబరి యాత్ర పూర్తి చేసిన అయ్యప్ప భక్తుడు



నడిగూడెం, నవంబర్ 26 ప్రభాతవార్త

మండల పరిధిలోని తెల్లబెల్లి గ్రామానికి చెందిన చుక్క రామారావు రెండు సార్లు అయ్యప్ప మాలధరించి అయ్యప్ప స్వామి కొలువు దీరిన శబరిమలై యాత్రను కాలినడకన దిగ్విజయంగా పూర్తి చేశాడు. ఈ సందర్భంగా గ్రామంలోని అయ్యప్ప మాలధారులు ఆదివారం ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం రామారావు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి సహకారంతోనే ఈ పాదయాత్ర పూర్తి చేశానని, భక్తిశ్రద్ధలతో స్వామి స్మరణలతో కాలినడకన యాత్ర సాగిందని తెలిపారు. గ్రామం నుండి కాలినడకన వెళ్లడం సంతోషంగా ఉందని అయ్యప్పస్వామి కరుణా కటాక్షాలతో మూడవసారి కూడా పాదయాత్ర చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని అయ్యప్ప భక్తులు, గురుస్వాములు బడేటి శ్రీనివాస్, కోటయ్య, మహేష్, ముత్తయ్య, వీరబాబు, మల్లయ్య, కన్నెస్వాములు పాల్గొన్నారు.

## యుగతులసి అభ్యర్థి కొలిశెట్టి ప్రచారం

చండూరు,26నవంబర్,ప్రభాతవార్త:



మునుగోడు నియోజవర్గ యుగతులసి అభ్యర్థి కొలిశెట్టి శివకుమార్ రోడ్డు రోలర్ గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలంటూ ఆదివారం చండూరులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకల దేవతా స్వరూపమైన గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని ఏకైక డిమాండ్‌లో ఎన్నికల సమరంలో దిగుతున్న గోమాతకు అండగా నిలుద్దాం, గోవుకు ఘన విజయాన్ని అందిద్దాం అన్నారు. సీరియల్ నెంబర్ 10పై ఓటువేయాలని కోరారు.

## తహసీల్దార్‌గా శ్రీనివాసులు భాధ్యతల స్వీకరణ

మద్రిగూడ, నవంబర్ 26 ప్రభాతవార్త

మద్రిగూడ మండల తహసీల్దార్‌గా బక్క శ్రీనివాసులు ఆదివారం ఉద్యోగ భాధ్యతలను స్వీకరించారు. ఈయన మహబూబ్‌నగర్ జిల్లా నుండి జడ్చర్ల మండలం నుండి బదిలీపై మద్రిగూడకు వచ్చారు. గత మూడు నెలల క్రితం ఇక్కడ పనిచేసిన మహేందర్‌రెడ్డి అవినీతి ఆరోపణలు ఎదుర్కొని సస్పెండ్ అయిన సంగతి తెలిసిందే. గత మూడు నెలలుగా తహసీల్దార్ పోస్టు ఖాళీగా ఉండడంతో శ్రీనివాసులును అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో ఉన్నతాధికారులు ఆలస్యంగానైనా ఇక్కడికి బదిలీ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరు ప్రశాంతంగా ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని సహకరించాలని కోరారు.

# శ్రీ కాశ్మీర క్షేత్ర శివాలయంలో జ్వాలాతోరణం

*కల్లూరు, నవంబర్ 26, ప్రభాతవార్త*

కార్తీక మాసాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పుల్లయ్య బంజర్ గ్రామ పంచాయితీ పరిధిలో గల శ్రీ కాశ్మీర క్షేత్ర శివాలయంలో ఆదివారం జ్వాలాతోరణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో రెండు వేల మంది హాజరై లక్ష వత్తులు వెలిగించి దీపారాధన, విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయం చుట్టూ స్వామివారిని పల్లకీలో ఊరేగించారు. తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ ఎస్‌విడి ప్రసాద్, ప్రధాన





అర్చకులు సురేష్ శర్మ, జాబిశెట్టి శ్రీనివాసరావు దంపతులు, డాక్టర్ జాబిశెట్టి గౌతమ్ (ఖమ్మం) దంపతులు, పెద్దబోయిన నారాయణరావు, వాసిని నారాయణరావు, బందెల సత్యమాణిక్యాలరావు, బొబ్బిలి హనుమంతరావు, కాకిత రామారావు, బందెల భాస్యర్ సత్య, వాసిన్ని నారాయణరావు, అయ్యప్ప భక్తులు కందుల రఘు, పెద్దబోయిన శివలీల, సాయి దంపతులు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. డిసెంబర్ 12వ తేదీన అమావాస్యను పురస్కరించుకుని శివాలయంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అన్నప్రసాదాన్ని స్వీకరించాలని ఈ సందర్భంగా ఈఓ కోరారు.






## బాలభారతిలో ఎన్నికల పట్ల అవగాహన




*తల్లాడ, నవంబర్ 26, ప్రభాతవార్త*

జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కల్పించే కార్యక్రమలో భాగంగా ఆదివారం స్థానిక బాల భారతి విద్యాలయంలో రాజ్యాంగ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు ఎన్నికల పట్ల అవగాహన కలిగించడం, ఓటర్లకు ఓటు విలువ, ప్రాముఖ్యతను తెలియజేయటం, ఓటర్లలో ఎన్నికల స్ఫూర్తిని నింపడం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు "ఓట్ ఫర్ ష్యూర్" అనే నినాదంతో కూడిన ఆకృతిలో అలరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఇంటింటి ప్రచారం

*చండూరు,26నవంబర్,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలో మునుగోడు నియోజకవర్గం బిజెపి అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి గెలుపు కోరుతూ బిజెపి నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కమలంపువ్వు గుర్తుకు ఓటు వేసి ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బోడ ఆంజనేయులుగౌడ్, 207బూత్‌కమిటి సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.



## జైవీర్‌రెడ్డికి విరాళం అందజేసిన విద్యార్థి

*హాలియా, ప్రభాతవార్త. నవంబర్ 26:*



కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జైవీర్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా అదివారం హాలియా మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహిస్తుండగా మున్సిపాలిటీకి చెందిన చింతల నిహాన్‌రెడ్డి 3వ తరగతి తన కిడ్డి బ్యాంక్‌లోని 3వేల రూపాయలను జైవీర్‌రెడ్డికి విరాళంగా అందజేశారు.

# తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది బీఆర్ఎస్ మాత్రమే

**- 60 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి శూన్యం**

**- కాంగ్రెసోళ్లు అభివృద్ధికి రాలే.. ఓట్లకోసమే..**

**- మరోసారి మోసపోవద్దు... గత కాంగ్రెస్ కష్టాలు చవిచూడద్దు..**

**- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు తీసుకుపోతుంది బిఆర్ఎస్ ప్రభుత్వం మాత్రమే అని.. పేద, బడుగు, బలహీణ వర్గాలను అభివృద్ధి పథంవైపు ముందుకు తీసుకెళుతున్న ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కే దక్కుతుందని పాలకుర్తి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, గ్రామీణ మంచినీటి, గ్రామాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం పాలకుర్తి మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ మరోసారి కాంగ్రెసోళ్ల మాటలను నమ్మి మోసపోయే ప్రసక్తి లేదని 60 ఏండ్ల కాంగ్రెసోళ్ల కష్టాలు ప్రతి ఒక్కరికి తెలుసని అన్నదాతల ఆకలిచావులను మళ్లీ పునరావృతం కనివ్వమన్నారు. ఉమ్మడి ఆంధ్ర పాలనలో తెలంగాణపై ఏ ఒక్క కేంద్ర నాయకుడికి లేని ప్రేమ ఇప్పుడు తెగ పుట్టుకు రావడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నీళ్లు, నిధులు, ఉద్యోగ నియమాకాల్లో మన ప్రాంతాన్ని వినాశనం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు నీతి మాటలు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ కుల వృత్తులను అభివృద్ధి చేయడమే కాకుండా గొర్లపంపిణి, చేపపిల్లల విడుదల, రజక, మంగలి వృత్తిదారులకు ఉచిత కరెంటుతో పాటు అనేక రోడ్ల విస్తరణ, విద్య, వైద్య ఆరోగ్య రంగాల్లో ఎన్నో వినూత్నాత్మకమైన మార్పులను చేపట్టిందన్నారు. రైతన్నలకు 24గంటల కరెంటుతో పాటు రెండు పంటలకు సరిపోను ఎస్సారెస్పి కాల్వల నీళ్లు, రైతుబంధు, రైతుబీమా ఇలా ఎన్నో కార్యక్రమాలు చేపట్టిందన్నారు. 60 ఏళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం తట్టెడు మట్టి కూడ పోయలేదన్నారు. ఒకలక్ష రూపాయల పని కూడా చేయలన్నారు. నేను వచ్చాకే మీ కాళ్లకు మట్టి అంటకుండా ప్రతి గ్రామ గ్రామానికి సీసీ రోడ్లు వేయించి కాల్వలు తవ్వించి, చెక్‌డ్యామ్‌లు కట్టించి ఎడారిలాంటి పాలకుర్తిని సస్యశ్యామలం 24గంటల కరెంటుతో ప్రతి ఇంట్లోనూ బరసా పార్టీ తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు అందించానన్నారు. ఇవే కాకుండా తన సొంత డబ్బులతో మహిళలకు సాధికారత కల్పించే దిశగా గ్రామ గ్రామాన మహిళలకు కుట్టుమిషన్ శిక్షణ ఇప్పించి వారికి ఉద్యోగాలు ఇప్పించానన్నారు. యువకులకు డ్రైవింగ్ లైసెన్సులతో కరోనా కష్టకాలంలో కొన్ని కోట్లు ఖర్చుపెట్టి నా ప్రజలను కాపాడుకున్నానన్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మంత్రిని అయ్యాక మన నియోజకవర్గానికి ఎవరు తీసుకురానన్ని నిధులు తీసుకొచ్చి మీకే ఖర్చు పెట్టానన్నారు. ఈ కాంగ్రెస్ వాళ్లు ఏవో డబ్బులు ఇచ్చి మిమ్మల్ని కొనడానికి చూస్తున్నారన్నారు. తెలంగాణ తీసుకొచ్చిన బారాస ప్రభుత్వాన్ని మనం గెలిపించుకోక పోతే మన కన్నతల్లిని మోసం చేసినట్లే అవుతుందని భావోద్వేగంగా అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ప్రైవేటు టీచర్ల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి....** తొర్రూరు పట్టణంలోని ఎల్‌వైఆర్ గార్డెన్స్‌లో తొర్రూరు పట్టణ ప్రైవేటు స్కూల్స్ టీచర్స్ ఆత్మీయ సమ్మేళనంతో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్య అతిథులుగూ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ మీరంతా చదువుకున్న మేదావులని బిఆర్ఎస్ ప్రభుత్వం రాక ముందు బిఆర్ఎస్ వచ్చాక ఉన్న తేడాను గమనించేంత విచక్షణ శక్తి మీకు ఉందన్నారు. కాబట్టి రాభోయే ఎన్నికల్లో మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక తొర్రూరు పట్టణానికి చేసిన అభివృద్ధి పనులను గుర్తించాలని చెబుతూ ఇప్పటికే తొర్రూరుకు ఆర్డీవో డివిజన్, మున్సిపాలిటీ, వందపడకల ఆసుపత్రిని తీసుకొచ్చామని రాభోయే రోజుల్లో ఇంజనీరింగ్ కాలేజిని కూడా తీసుకొచ్చే ప్రపోజల్ ఉందన్నారు. ప్రైవేటు టీచర్స్ అందరికి రాభోయే రోజుల్లో హెల్త్ కార్డు ఇప్పిస్తానని కరోనా సమయంలో ప్రతి ప్రైవేటు టీచర్లకు నిత్యవసర సరుకులు పంపిణి చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానిదే అని ఇండ్ల విషయంలో కూడా ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఇప్పటికే జాగ ఉండి కట్టుకున్న వాళ్లకు కట్టుకోబోయే వారికి ఐదు లక్షల ఆర్థిక సహాయం కూడా చేస్తామన్నారు. మైనార్టీ, బీసీ, ఎస్సీ, ఎస్టీ సోదరులకు దళితబంధు, బీసీ బందు ఇస్తానని ఆయన హామి ఇచ్చారు. ఇక మనల్ని ఏమరపర్చడానికి వచ్చే కాంగ్రెస్ అభ్యర్థిని ఏవేవో మాటలు చెప్పి మోసపూరిత వాగ్ధానాలు చేస్తున్నారని వాళ్లు ఇప్పుడు పరిపాలిస్తున్న రాష్ట్రాల్లో ఇప్పటికే ప్రజలు మోసపోయామని గుర్తుస్తున్నారన్నారు. కాబట్టి అలాంటి పరిస్థితి మన దగ్గర రాకుండా చూసుకోవాలన్నారు. వాళ్లను నమ్మి ఓటు వేసి మరో 20 ఏండ్లు వెక్కి వెళ్లకుండా జాగ్రత్త పడాలని ఆయన హెచ్చరించారు.

## అయ్యప్ప స్వాములకు కొనసాగుతున్న నిత్య అన్నదానం

*చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త*



చౌటుప్పల్‌లోని శ్రీశ్రీశ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో నిత్య అన్నదాన ఆదివారం సైతం కొనసాగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కాంశెట్టి భాస్కర్‌గుప్తా, ఆలయ మాజీ అధ్యక్షులు బొబి ్ళల్ల మురళి, తూర్పాటి శంకర్, చింతల సాయిలు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఉప్పు ఆంజనేయులు, అలుగుబెల్లి అనిల్‌కుమార్, సుక్క సుదర్శన్, పెద్దగోని రమేష్‌గౌడ్, తిరందాసు జగన్నాథం, బొడ్డుపల్లి యాదగిరి తదితరులున్నారు.

# ఘనంగా కార్తీక పౌర్ణమి వేడుకలు

*కామేపల్లి,నవంబర్ 26, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో కార్తీక పౌర్ణమి వేడుకలను ఆదివారం యాదవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక గంగాభవని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కన్నుల పండుగగా అత్యంత భక్తిశ్రద్ధలతో పౌర్ణమి వేడుకలను నిర్వహించారు. భక్తులు, యాదవ కులస్తులు జాగారం కూడా చేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహక కమిటీకి చెందిన కాట్రాల రాంబాబు, గడ్డం వీరన్న తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణాపురంలో....









కామేపల్లి మండలం రామకృష్ణాపురం గ్రామంలో సువర్చల సహిత అభయాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీకమాసంలో అత్యంత పవిత్రమైన రోజు కార్తీక పౌర్ణమిని పురస్కరించుకిని దేవాలయంలో సహస దీపాలంకరణ కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా తొలుత పూజా కార్యక్రమం నిర్వహించి కార్తీక దీపాలు వెలిగించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు, హనుమాన్ భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన జనరల్ అబ్సర్వర్ బాలసుబ్రమాణ్యం



*చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త*

చౌటుప్పల్ మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల జనరల్ అబ్సర్వర్ కె.బాలసుబ్రమాణ్యం సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. మండలంలోని సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలు కలిగిన పంతంగి, ఎస్.లింగోటం, నేలపట్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రలాను సందర్శించారు. అక్కడ ఏర్పాట్లను పరిశీలించారు. అదే విధంగా తూఫ్రాన్‌పేట గ్రామంలో పిడబ్ల్యూడి, సీనియర్ సిటిజన్(80+) ఓటర్స్ హోం ఓటింగ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎస్.హరిక్రిష్ణ, సిఐ దేవేందర్, ఎస్ఐ యాదగిరి, ఆర్ఐలు బాణాల రాంరెడ్డి, కొప్పుల సుధాకర్‌రావు తదితరులున్నారు.

## 108 తనిఖీ చేసిన జిల్లా అధికారి

*బీబీనగర్, నవంబర్ 26 ప్రభాతవార్త*

బీబీనగర్ అంబులెన్స్‌ను యాదాద్రి జిల్లా ఇఎంఇ శివరాం ఆదివారం సందర్శించి తనిఖీలు నిర్వహించారు. 108 వాహణంలోని రికార్డులను పరిశీలించారు. ప్రతి ఒక్కరు ఎమర్జెన్సీ సమయంలో 108 అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇఎంఇ అధికారి శివరాం, ఎఎంటి రవికుమార్, యాదగిరి, పైలెట్ సాగర్, నాగరాజు తదితరులున్నారు.



## అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మహాదానం



*కట్టంగూర్, నవంబర్ 25, ప్రభాతవార్త*

అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మహాగొప్పదని శ్రీసాయిమణికంఠ దేవాలయ పూజారి డాక్టర్ కొటారు సత్యనారాయణశర్మ,ఆలయ గురుస్వామి వంగూరి లక్ష్మయ్యస్వామి(పూలగురుస్వామి)లు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని శ్రీసాయిమణికంఠ ఆలయంలో విశ్రాంత ఉపాధ్యాయులు,సామాజిక సేవాతత్పరులు యర్కల పద్మావతి సత్తయ్య దంపతులు, వారి పెద్దకుమారుడు యర్కల విజయ్‌కుమార్‌గౌడ్-పూజితల పెళ్లి రోజు సందర్భంగా ఆలయంలోని భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఆలయ వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దైవ భక్తిని కలిగివుండాలని, దైవభక్తితోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో అయ్యప్పభక్తులు కొంపెల్లి నర్సింహగౌడ్ గురుస్వామి,ఐతగోని నర్సింహస్వామి, పెద్దఎత్తున అయ్యప్ప,శివస్వాములు, కట్టంగూర్ కిరాణ అసోసియేషన్ అధ్యక్షులు కొల్లు వీరేశంగౌడ్ రేణుక దంపతులు పాల్గొన్నారు.







## ఘనంగా మున్నూరుకాపు వనభోజన మహోత్సవం



*నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:*

కార్తీక వనసమారాధన కార్యక్రమంను పురస్కరించుకుని ఆదివారం నేలకొండపల్లి లోని పెండ్యాల వైద్యనాథబాబు మామిడితోట నందు పట్టణ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో మున్నూరుకాపు కులస్తులు వనభోజన మహోత్సవంను ఘనంగా నిర్వహించారు. తొలుత జరిగిన సంఘం సమావేశంలో నేలకొండపల్లి పట్టణ మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు కందికొండ సత్యనారాయణ మాట్లాడుతూ మున్నూరుకాపు కులస్తులు ఐక్యంగా ఉండాలని, నిరుపేద కాపు కులస్తులను ఆదుకోవాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని బాగాఅలరించాయి. మహిళలు ఉసిరి చెట్లు వద్ద పసుపు, కుంకుమలు జల్లి పూజలు చేసారు. అనంతరం మున్నూరుకాపు కులస్తులు అందరూ కల్సి సహపంక్తిగా వనభోజనాలు చేసారు. ఈ కార్యక్రమంలో పట్టణ మున్నూరుకాపు సంఘం ఉపాధ్యక్షుడు గుండా బ్రహ్మం, ప్రధాన కార్యదర్శి బ్రహ్మావరపు ఉదయ్‌భాస్కర్, సంఘం నాయకులు మానుకొండ దుర్గారావు, కనపర్తి నాగేంద్రరావు, బాజా నాగేశ్వరరావు, మారిశెట్టి వెంకటేశ్వరరావు, కందికొండ శ్రీనివాసరావు, ఆకుల వెంకయ్య, మర్రి శివ, తోట రాము, సాగి నాగేశ్వరరావు, ఏనుగుల శ్రీనివాస్, మొరిశెట్టి రామచంద్రర్‌రావు, తోట భాను, చిట్టెంశెట్టి వెంకటేశ్వర్లు, బాజా రామకృష్ణ, కందికొండ సాయి సంతోష్ పాల్గొన్నారు.

## కేసిఆర్‌ను గద్దె దించాలి

*నేలకొండపల్లి, నవంబర్ 26 ప్రభాతవార్త:*

తెలంగాణను దోచుకుంటున్న ముఖ్యమంత్రి కేసిఆర్‌ను రాజకీయంగా పాతెయ్యాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బత్తుల సోమయ్యపిలుపు నిచ్చారు. ఆదివారం తెలంగాణ తొలి,మలి దశ ఉద్యమకారుల ఐక్యవేదిక సమావేశంలో బత్తుల మాట్లాడుతూ తెలంగాణ దోపిడీదారులను తరమి కొట్టాలని చెప్పారు. నియంతలాగ వ్యవహరిస్తోన్న సిఎం కేసిఆర్‌ను గద్దెదించాలని, ఉద్యమకారులు కోరుకున్న తెలంగాణ కోసం మరో పోరాటం చేయాలని చెప్పారు. అమరవీరుల ఆకాంక్షలు నెరవేర్చుకునే ఆఖరి పోరాటం చేయాలన్నారు. కేసిఆర్ రాజకీయ అంతం ఉద్యమకారుల పంతం కావాలని , తెలంగాణ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను కేసిఆర్ నిర్వీర్యం చేసి కుటుంబపాలన సాగిస్తోన్నాడని విమర్శించారు. తెలంగాణ ఉద్యమకారుల ఊసేలేకుండా తానొక్కడే తెలంగాణ కొట్లాడి తెచ్చినట్లు కేసిఆర్ ప్రచారం చేసుకుంటున్నాడని ,కేసిఆర్ తమ సొంత సొత్తుగా భావిస్తోన్నాడని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిన కాంగ్రేస్‌కు పట్టంకట్టాలని ఆయన చెప్పారు. తెలంగాణ ఉద్యమకారులు అందరూ కాంగ్రేస్‌కు మద్దతుగా ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు, తెలంగాణ ఉద్యమ నాయకులు కోయ వెంకటనారాయణ, మెరుగు పుల్లయ్య, అంబాల రామారావు, ఏపూరి సత్యనారాయణ, తీగల రాములు, తోట వెంకటనారాయణ, చావా రమేష్, ఎస్‌కే.అబ్జల్, ఉల్లోజు వెంకన్న, అశోక్‌సింగ్, ఎస్‌కే.డాన్, లింగయ్య, కూరపాటి కృష్ణమూర్తి, బిక్షమయ్య, చిన్నం సంగయ్య, భువనగిరి నర్సింహరావు, మందడి వెంకటేశ్వర్లు, ముత్తయ్య, శ్యామ్, రామాంజనేయులు, కల్వకుంట్ల లత, నేలపట్ల వీరబాబు పాల్గొన్నారు.

## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలి

*చౌటుప్పల్, నవంబర్ 26 ప్రభాతవార్త*

ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలను నిర్వహించుకోవాలని చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ అన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో తూఫ్రాన్‌పేట, మల్కాపురం, కైతాపురం, ధర్మోజిగూడెం, యనగంటితండా, పీపల్‌పహాడ్, అల్లాపురం, డి.నాగారం, కొయ్యలగూడెం గ్రామాల్లో ఆదివారం ఫ్లాగ్ మార్చ్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సూక్ష్మ పరిశీలకులు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

**- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అల**



కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 26 – ప్రభాతవార్త:
పోలింగ్ ప్రక్రియ పర్యవేక్షణకు విధులు కేటాయించిన సూక్ష్మ పరిశీలకులు ఫారం 12ద్వారా పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అల అన్నారు. ఆదివారం ఐడీవోసీ లోని కలెక్టర్ ఛాంబర్‌లో సూక్ష్మ పరిశీలకులకు పోస్టల్ బ్యాలెట్ జారీపై ఎల్‌డీఎం, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు ఆలీం, కుసుమ కుమారిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విధులు కేటాయించిన 306 మంది సూక్ష్మ పరిశీలకులకు ఫారం 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్ జారీ చేస్తామని అన్నారు. విధులు కేటాయించిన సిబ్బంది 12 ద్వారా పోస్టల్ బ్యాలెట్‌కు ధరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ జారీలో సలహాలు, సూచనలు నివృత్తి కోసం ఐదు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో పోస్టల్ బ్యాలెట్ హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ హెల్ప్ డెస్క్‌లు 24 గంటలు పనిచేస్తాయని అన్నారు. సలహాలు, సూచనలు కోసం హెల్ప్‌డెస్క్‌లను సంప్రదించాలని ఆమె సూచించారు. సూక్ష్మ పరిశీలకులుగా ఎల్ఐసీ, సింగరేణి, హెవీ వాటర్ ప్లాంట్, బ్యాంకుల్లో పనిచేసే అధికారులను నియమించినట్లు చెప్పా రు. సూక్ష్మ పరిశీలకులకు పోస్టల్ బ్యాలెట్‌పై ఏమైనా సమస్యలు వస్తే తక్షణమే తన దృష్టికి తీసుకురావాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డిని, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు ఆలీం, కుసుమకుమారిలను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎల్‌డీఎం రామిరెడ్డి, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారులు ఆలీం, కుసుమ కుమారి, నాగలక్ష్మీ, రమాదేవి, శ్రీనివాసయాదవ్‌లు పాల్గొన్నారు.

## ఈవీఎంల ర్యాండమైజేషన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్



కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో జరుగుతున్న ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈవీఎంలను అన్ని విధాలుగా పరీక్షించి పరిశీలించిన తర్వాతనే నియోజకవర్గాలకు పంపించాలని చెప్పారు. జిల్లాకు అధనంగా 500 ఈవీఎంలను పరిశీలించి ప్రాథమిక స్థాయి మొదటి దశ చెకింగ్ నిర్వహించి ఆయా నియోజకవర్గాలకు పంపనున్నట్లు చెప్పారు. రిజర్వుతో పాటు ఈవీఎంలు అవసరమైన నియోజకవర్గాలకు వినియోగించుకునేందుకు సిద్దంగా ఉన్నట్లు పేర్కొన్నారు.



## పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్**



ఖమ్మం,నవంబర్ 26, ప్రభాతవార్త ః
పోలింగ్ కేంద్రాల్లో కనీస మౌలిక సదుపాయాల కల్పన పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. జిల్లా ఎన్నికల అధికారి, ఆదివారం ఖమ్మం నగరంలోని జిల్లా అటవీ అధికారి, ప్రభుత్వ మహిళా జూనియర్, డిగ్రీ కళాశాలలు, రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, శాంతినగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జగ్గయ్య మిల్లు ఏరియా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండలపరిషత్ అగ్రహారం ప్రాథమిక పాఠశాల, ధానంసలాపురం మునిసిపల్ కార్యాలయం, హార్వెస్ట్ ఉన్నత పాఠశాలలు సందర్శించి, పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. పెయింటింగ్, టాయిలెట్ మిగులు పనులు పూర్తి చేయాలన్నారు. టాయిలేట్ ల వద్ద రన్నింగ్ వాటర్ ఉండాలన్నారు. టాయిలెట్స్ లకు సంబంధించి సూచిక బోర్డులు ప్రదర్శించాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలో కావాల్సిన వెలుతురుకు లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. ప్రహార గోడపై ఓటర్లను అవగాహనపరిచే పెయింటింగ్ లు వేయాలని అన్నారు. ఒకే లొకేషన్ లో ఎక్కు పోలింగ్ కేంద్రాలున్న చోట క్రౌడ్ మేనేజ్మెంట్ కి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. ప్రవేశం, నిష్క్రమణ బోర్డులు ప్రదర్శించాలన్నారు. శిలాఫలకాలపై పేర్లు కప్పివుంచులకు చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించి, సిసి కెమెరా ఎక్కడా బిగించాలో సరైన ఆలోచన చేయాలన్నారు. ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ గురించి బూత్ లెవల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఓటరు స్లిప్పు లెకున్నా, ఓటరు లిస్టులో పేరుంటే, ఓటు వేయవచ్చని అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, కార్పోరేషన్ డిప్యూటీ కమీషనర్ మల్లీశ్వరి, సెక్టార్ అధికారులు కవిత, కుమార్, ఝాన్సీ, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు ఉన్నారు.

## జిల్లాకు చేరుకున్న కేంద్ర బలగాలు

ఖమ్మం, నవంబర్ 26, ప్రభాతవార్త ః





ప్రశాంత వాతావరణం, శాంతి యుత ఎన్నికల నిర్వహణకు అదనపు కేంద్ర బలగాలు జిల్లాకు చేరుకున్నాయి. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా చూసేందుకు క్షేత్రస్థాయి నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీపి గౌతమ్ అన్ని చర్యలు తీసుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా జిల్లాకు చేరుకున్న అదనపు కేంద్ర సాయుధ బలగాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో బందోబస్తు నిమిత్తం మోహరింపుతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.



## న్యాయసేవలకు గుర్తింపుగా రవీంద్రభారతిలో న్యాయవాది రాజమల్లుకు సన్మానం

కొత్తగూడెం లీగల్, నవంబర్ 26 – ప్రభాతవార్త:
భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ఆదివారం మెగాసిటీ, నవకళా వేదిక, మదర్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవాదులకు రవీంద్రభారతి కళావేదికలో హైకోర్టు న్యాయమూర్తి సూరిపల్లి నంద చేతుల మీదుగా 'న్యాయశ్రీ అవార్డ్స్ 2023' అందజేశారు. అందులో భాగంగా జిల్లా కోర్టులలో న్యాయవాదిగా సేవలందిస్తున్న మెండు రాజమల్లుకు జస్టిస్ నందా చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మనుమడు భీమ్‌రావ్ యశ్వంత్ అంబేద్కర్, డీఎల్ పాండే రాపోలు భాస్కర్, జల్లా మధుసూదన్, కార్యక్రమ నిర్వాహకులు అంకెనపల్లి మల్లికార్జున

## ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేందుకు విధులను బాధ్యతగా నిర్వర్తించాలి



**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**

కొత్తగూడెం క్రైం, నవంబర్ 26 – ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈ నెల 30వ తేదీన జరగనున్న పోలింగ్ నేపధ్యంలో జిల్లాలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి స్థానిక కొత్తగూడెంలోని రామవరంలో ఉన్న మెట్టు ఫంక్షన్ హాల్‌లో శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్‌కు ఆహ్వానం పలికారు. ముందుగా 26/11 ముంబై దాడుల్లో తీవ్రవాదులను పట్టుకోవడానికి వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులకు మౌనం పాటించి నివాళులర్పించారు. అదే విధంగా భార రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ విశిష్టతను, రాజ్యాంగం ద్వారా ప్రజలు సాధించుకున్న హక్కుల గురించి, పోలీస్ శాఖ ప్రాముఖ్యతను గురించి ఎస్పీ వివరించారు. అనంతరం ఎన్నికల విధులు నిమిత్తం హాజరైన పోలీస్



అధికారులు, సిబ్బందికి తగు సూచనలు చేశారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనల ప్రకారం బాధ్యతగా, నిష్పక్షపాతంగా విధులను నిర్వర్తించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యేలా వ్యవహరించాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అన్నారు. పోలింగ్ రోజున శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ టి.సాయిమనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్‌బాబు, డీఎస్పీలు వెంకటేష్, రెహమాన్, రాఘవేంద్రరావు, రమణమూర్తి, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.